RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 93   బుధవారం, జూలై 23, 2025,   పేజీలు - 8   వెల : 3/-




# జగదీప్ ధన్‌ఖడ్ దేశానికి

## ఎనలేని సేవలు అందించారు : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. తక్షణమే అమల్లోకి వస్తుందని రాజ్యసభలో ఘన్‌శ్యామ్ తివారీ ప్రకటన చేశారు. ఉపరాష్ట్రపతి రాజీనామాపై హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ లేఖలో వివరించారు. ధనడ్ రాజీనామా అనంతరం.. దానిని ఆమోదించినట్లు రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం ప్రకటించింది. ఇదిలాఉంటే.. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై ఎక్స్ వేదికగా స్పందించారు. వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ ప్రధాని మోదీ ఆయన్ను ప్రశంసించారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు."జగదీప్ ధంఖర్ కి భారత ఉపరాష్ట్రపతిగా సహా వివిధ హోదాల్లో మన దేశానికి సేవ చేయడానికి అనేక అవకాశాలు లభించాయి. ఆయనకు మంచి ఆరోగ్యం



చేకూరాలని కోరుకుంటున్నాను" అని ప్రధానమంత్రి మోదీ ఎక్స్ వేదికగా.. హిందీ, ఆంగ్ల భాషలలో పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు.ప్రధాని మోదీ ట్వీట్..కాగా.. సాయంత్రం ధంఖర్ ఆకస్మిక రాజీనామా రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు దారితీసింది. 74 ఏళ్ల ధన?డ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో, వైద్య సలహాకు అనుగుణంగా "ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి" తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు."ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి, వైద్య సలహాలను పాటించడానికి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం, నేను భారత ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నాను" అని ధంఖర్ రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు.ఆగస్టు 2022లో ధంఖర్ భారతదేశ 14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు.. ఆగస్టు 2027 వరకు ఐదేళ్ల పదవీకాలం కొనసాగుతారని భావిం చారు. ఈ క్రమంలోనే.. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి

## భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్:** బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. తెలంగాణ సచివాలయంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రామ చందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క.హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కిచెప్పారు



మల్లు భట్టి విక్రమార్క.గతంలో కుల గణన అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో సర్వే జరిగాక దేశవ్యాప్తంగా జరపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ సర్వేను సమర్థించారని ఉద్ఘాటించారు. తెలంగాణ బిల్లుపై గత కొన్ని రోజులుగా కేంద్ర హోంశాఖలో చర్చలో ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళున్నామని వెల్లడించారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎంపీలను కలిసి మద్దతు కోరుతామని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి, అధికార బీజేపీ ఎంపీలను సైతం కలిసి మద్దతు కోరుతామని అన్నారు. తమకు నమ్మకం ఉందని.. బీసీ బిల్లు ఆమోదం పొందు తుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# డీఏపీ ఎరువుల లభ్యతపై

## రాజ్యసభలో కేంద్రమంత్రి కీలక ప్రకటన

**న్యూఢిల్లీ :** దేశీయ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్పేట్‌ని దిగుమతి చేసుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుత సంవత్సరానికి డీఏపీ దిగుమతికి గణాంకాలను రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ రాజ్యసభలో వెల్లడించారు. భారతదేశం ఏప్రిల్‌లో 2.89 లక్షల టన్నులు, మేలో 2.36 లక్షల టన్నులు, జూన్‌లో 4.49 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని చెప్పారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 45.69 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 55.67 లక్షల టన్నులు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 65.83 లక్షల టన్నులు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 54.62 లక్షల టన్నులు,




2020-21 ఆర్థిక సంవత్సరంలో 48.82 లక్షల టన్నులు దిగు మతి చేసుకుందని వివరించారు. యూరియాను 2024-25లో 56.47 లక్షల టన్నులు, 2023-24లో 70.42 లక్షల టన్నులు, 2022-23లో 75.80 లక్షల టన్నులు, 2021-22లో 91.36 లక్షల టన్నులు, 2020-2లో 98.28 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నట్లు వివరించింది.ఖరీఫ్ నేపథ్యంలో రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రసాయన ఎరువుల అవసరం గతేడాది కంటే ఎక్కువగా ఉందన్నారు. రుతుపవనాలతో పాటు సాగు విస్తీర్ణం పెరిగింది. ఏప్రిల్ 2010 నుంచి కేంద్రం ఫాస్ఫేటిక్, పొటాసిక్ ఎరువుల కోసం పోషక ఆధారిత సబ్సిడీ విధానాన్ని అమలు చేసింది. ఎరువుల డిమాండ్, ఉత్పత్తి మధ్య అంతరాన్ని దిగుమతుల ద్వారా తీరుస్తామని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ చెప్పారు. భౌగోళిక రాజకీయ కారణంగా సరఫరాలో గొలుసులో ఎదురైన అంతరాయాల ప్రభావాన్ని తగ్గించేందుకు.. ఎరువుల కంపెనీలు నిరంతరాయంగా సరఫరాను చేసేలా డీఏపీ ఉత్పత్తి చేసే దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.

## తెలంగాణ టెట్ 2025 ఫలితాలు వచ్చేశాయ్




**హైదరాబాద్:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

# బీసీ సంఘాలు బీజేపీ

## నిజస్వరూపం తెలుసుకోండి : మంత్రి పొన్నం

**హైదరాబాద్, :** రిజర్వేషన్ విషయంలో బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉదయం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగిందని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రస్తుత ముఖ్యమంత్రి రెడ్డి, డిప్యూటీ సీఎం ఎస్సీ, పీసీసీ అధ్యక్షుడు బీసీలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు.సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందన సుప్రీంకోర్టులో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పిందని, రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే.. ఆ రాష్ట్ర ప్రభుత్వం




నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు సూచించిందని పొన్నం గుర్తు చేశారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం, శాసనసభ ఆమోదం, గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉందన్నారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రిజర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే అని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌కు పెద్ద షాక్

## ఆ 199 కోట్లకు పన్ను కట్టాల్సిందే



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. తమ పార్టీకి విరాళంగా వచ్చిన రూ.199 కోట్ల డబ్బుపై పన్ను మినహాయింపు కోసం చేస్తున్న ప్రయత్నం బెడిసికొట్టింది. మంగళవారం ఆదాయ పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ను నిర్ణయాన్నే ట్రిబ్యునల్ సమర్థించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌కు రిలీఫ్ ఇవ్వబోమని తేల్చి చెప్పింది. దాంతో, ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు. కేంద్రంలో వరుసగా మూడో పర్యాయం అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి ఆదాయ పన్నుఉచ్చు బిగుసుకుంటోంది. 2018-19లో పార్టీకి విరాళం రూపంలో రూ.199 కోట్లు వచ్చాయి. ఆ డబ్బుపై తప్పనిసరిగా పన్ను చెల్లించాల్సిందేనని ఆదాయపు పన్ను శాఖ అధికారులు కాంగ్రెస్‌కు స్పష్టం చేశారు. ఇదే విషయమై పలుమార్లు నోటీసులు కూడా పంపారు. అయితే.. కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అవి డొనేషన్‌గా వచ్చిన డబ్బులని.. వాటిపై పన్నువిధించడంసమంజసంకాదని వాదిస్తోంది.

# జగదీప్ ధన్‌ఖడ్

## రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ :** భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు



# తెలంగాణవాది ప్రొఫెసర్

## మధుసూదన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్:** తెలంగాణవాది, సీనియర్ ప్రొఫెసర్ మధు సూదన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. ప్రొఫెసర్ మధు సూదన్ రెడ్డితో తనకున్న ఉద్యమ బంధాన్ని స్మరించుకున్నారు. మధుసూ దన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలక కృషి చేశారని కొనియాడారు. మేధావిగా భావజాల ప్రాప్తి చేస్తూ ఉద్యమ పాఠాలు బోధిస్తూ తెలం గాణ కోసం పాటు పడ్డారని అన్నారు. బహుజన పక్షపతిగా మధుసూదన్ రెడ్డి గొప్ప



దని అన్నారు. మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొండంత చేసినా గోరంత

## చెప్పుకోలేకపోతున్నాంమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నోసంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి




పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతుందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో చేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు.మహిళ సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టామని మంత్రి పొంగులేటి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరు నమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశామన్నారు. కొత్తగా ఏడు లక్షల రేషన్ కార్డులిచ్చామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నా కూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

## పీ4 - జీరో పావర్టీ కార్యక్రమంపై

# ఏపీ ప్రభుత్వం ప్రత్యేక సర్వే

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పీ4 - జీరో పావర్టీ కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయిస్తోంది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహిస్తోంది. ప్రత్యేకంగా యాప్ ద్వారా సర్వే చేస్తోంది. గ్రామ, వార్డ్ సచివాలయాల పరిధిలో ఈ సర్వే కొనసాగుతోంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయిస్తోంది. ఆస్తులు ఎన్ని.. ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నారు.కార్, టూ వీలర్, భూమి ఉన్నాయా అని ప్రశ్నలు అడుగుతున్నారు. టీవీ ఫ్రిజ్..ఉన్నాయా ...అని ప్రశ్నిస్తూ అధికారులు సర్వే చేస్తున్నారు. భవిష్యత్‌లో ఉద్యోగం కావాలా?.. బ్యాంక్ లోన్ కావాలా?..లేదా బిజినెస్ పెట్టుకుంటారా?. ఇలా పలు ప్రశ్నలని అడుగుతూ అధికారులు సర్వే చేస్తున్నారు. వ్యవసాయ రుణాలు,




ఆదాయం వృద్ధి కోసం ఏమి కావాలనే అంశంపై ప్రశ్నలు అడుగుతున్నారు. వచ్చే నెల (ఆగస్టు) 5వ తేదీ వరకు ప్రభుత్వం సర్వే చేయనుంది. ఈ సర్వే అనంతరం ఆగస్టు 15వ తేదీన ఏపీ ప్రభుత్వం బంగారు కుటుంబాల ప్రకటన విడుదల చేయనుంది.

# దూసుకొస్తున్న విఫా తుఫాన్

## ఎపి లోని తీర ప్రాంత జిల్లాలో హై అలెర్ట్

**విశాఖ:** మరో 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. చైనా- హాంకాంగ్ లో బీభత్సం సృష్టించిన విఫా తుఫాన్ బంగాళాఖాతంలోకి ప్రవేశించిందని పేర్కొంది. తుఫాన్ కారణంగా రాబోయే 3 రోజుల పాటు ఏపీలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.ఉత్తర బంగాళా ఖాతంలో మరో 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విఫా తుఫాన్ చైనా, హాంకాంగ్ ప్రాంతాల్లో బీభత్సం సృష్టించింది.. ఈ క్రమంలో వచ్చే మూడు రోజులు ఏపీలో విస్తాం`ంగా వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే



అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం తీరం వెంబడి గంటకు వేగంతో గాలులు వీస్తాయని తెలిపారు.

# 18 నెలలో కూకట్ పల్లీ నియోజకవర్గానికి 18 పైసలు కూడా ఇవ్వలేదు ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్ పల్లీ జులై 22 వాస్తవ తెలంగాణ** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలంపై కె.పి.హెచ్. బి కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతీసారి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని స్థలాలకు వేలం పాట నిర్వహిస్తూ భూములను అమ్ముకుంటున్నదని ఎద్దేవా చేశారు. 1400 ఎకరాలలో ఏర్పాటైన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు స్థలంలో 10 శాతం భూమిని ప్రజల వినియోగార్థం కేటాయించటం జరిగిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి భూములను సైతం వేలం వేస్తున్నదని, మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డు ఉండగా, హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం తమ ప్లాన్ లో 40 ఫీట్లు రోడ్డు చూపిస్తూ మిగిలిన స్థలాన్ని వేలం వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయల



విలువైన భూములను వేలం వేసిందని, కానీ ఈ 18 నెలల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి 18 పైసలు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ బోర్డు స్థలాలను వేలం వేయటం కాకుండా వాటిని పరిరక్షించి వాటిలో పార్కులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఉపయోగ పడేలా చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజులలో సుమారు 5 వేల కోట్ల రూపాయల విలువైన హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయనున్నదని, ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని ఆ భూములను ప్రజల అవసరం కోసం వినియోగిలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. అంతకు ముందు హౌసింగ్ బోర్డులోని విఘ్నేశ్వర ఆలయంకు ఆనుకుని పక్కనే వున్న హౌసింగ్ బోర్డు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి, పాతూరి గోపి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. భక్తుల జయజయకారాలతో మారుమోగిన ఊరేగింపు ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, దేవేందర్ రెడ్డి, బండిశ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ,నర్సింగరావు, మోహన్, చంద్రారెడ్డి, అనిల్, నిఖిల్ గౌడ్, అరవింద్, శివ, వికాస్, ప్రసాద్, నాని,స్థానిక నాయకులు నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న మాచర్లలో జరిగే సిపిఐ పార్టీ మహాసభలు విజయవంతం చేయండి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** భారత కమ్యూనిస్టు పార్టీ కారంపూడి మండల కమిటీ సమావేశం మంగళవారం ఆదినారాయణ కాలనీ లో జరిగినది. ఈ కార్యక్రమం గురించి కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ ఈనెల 29వ తారీఖున మన మాచర్ల నియోజకవర్గం సిపిఐ పార్టీ మహాసభలు జరుపుటకు నిర్ణయించడమైనది. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల కోసం ఎనలేని కృషి చేసిందన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మన పల్నాడులో మాచర్ల నియోజకవర్గం లో పేదల కోసం ఇళ్ల స్థలాల కోసం, పెన్షన్లు, సాగు భూముల కోసం, ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. అలాంటి పార్టీ మహాసభలు ఈనెల 29వ తారీఖున మన మాచర్ల పట్టణంలో జరుగుతున్నది. కావున కారంపూడి మండల సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అందరూ కూడా ఈ మహాసభల ను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ సిపిఐ కార్యదర్శి సూరె హనుమంతరావు, సహాయ కార్యదర్శి జింకల వెంకట కోటేశ్వరరావు, కారంపూడి మండల సహాయ కార్యదర్శి మేకతోటి చిన్న కోటిరెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు తవ్విన వ్యక్తికి 20 వేల రూపాయలు ఫైన్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డు రామంతపురంలో కొత్తగా సిసి రోడ్డు ను వేశారు రోడ్డుని ఇంకా అధికారులు ప్రారంభోత్సవం చేయలేదు మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి లేకుండా సిసి రోడ్ కట్టింగ్ చేసినందుకు గాను జానంపేట రాములు కు మంగళవారం మున్సిపల్ అధికారులు 20,000 జరిమానా విధిం చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌సిబ్బంది భారత్, మహేష్, రాజు, శివ, రాఘవేందర్, ఉన్నారు.

# వెల్టూరు గ్రామంలోసీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు వెల్టూరు గ్రామంలో లబ్ధిదారులు పెంటయ్య 43,500 ఈశ్వరయ్య 26,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ పేదల పెన్నిధి అని, చింత ప్రభాకర్ చేతులమీదుగా సీఎం ఆర్ అఫ్ చెక్కులు కోట్ల రూపాయల లో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చింత ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణ సత్యనారాయణ పాండు సురేష్ చోటు దేవయ్య సుందర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సారస్వత పరిషత్

## తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం





**కూకట్ పల్లీ జులై 22 వాస్తవ తెలంగాణ** తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా విద్య వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు (ప్రజ్ఞ రాజు), కోశాధికారిగా సుధీర్ కాలనాధభట్ల, కార్యదర్శులుగా మధుసూదన రాజు, శైలజ మిత్ర, కార్యదర్శులు ఇందుకూరి సూర్యప్రభ, ఆమంచి నాగ పరిమళ, వాసర వేణి పరుశురాం, నాంపల్లి వెంకట సాయి, యులుసాని మోహన్ కుమార్, డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, నారు (కార్టూనిస్ట్), వారణాసి రాంప్రసాద్, సముద్రాల కిరణ్, గౌరవ సలహాదారులుగా హేమ సుందర రావు మంగళాపురపు(సీనియర్ జర్నలిస్ట్), దుర్గం రవీందర్ (జర్నలిస్ట్),పొత్తూరి శ్యామల రాజు, కమలాపురపు విఠల్ రావు తదితరులు నియమితులయ్యారు.

# మిర్యాలగూడలో అర్హుల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

- నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చే నూతన రేషన్ కార్డులు పంపిణీ






**మిర్యాలగూడ 22 జూలై( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,వృద్ధాప్య మొదలగు పెన్షన్ల వంటివి ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఇక్కడి ప్రజలు ఎంతో చైతన్యవంతులని,ముఖ్యంగా ప్రతిష్టాత్మకమైన సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ ఇక్కడ నుండే జరగడం సంతోషకరమని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు వెంటనే నమోదు చేయించుకోవాలని,అది ప్రజల హక్కు అని అన్నారు.అదే సమయంలో ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించుకావాలని కోరారు.అలాగే మిర్యాలగూడ స్థానిక శాసనసభ్యులు రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని అన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో నూతన ఆహార భద్రత కార్డులు( రేషన్ కార్డులు) మంజూరైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.స్థానిక శాసనసభ్యుల కోట ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని,అంతేకాక సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని తెలియజేస్తూ ఎక్కడైనా రేషన్ బియ్యం పక్కదారి పడితే సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బి సి నాయకులకు అలై బలై కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందజేసిన కాంతారావు



**కూకట్ పల్లి జూలై 22 వాస్తవ తెలంగాణ** కూకట్ పల్లీ ఓల్డ్ బోయిన్ పల్లీ మల్లారెడ్డి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి సన్మానం, అలై బలై కార్యక్రమానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను కూకట్ పల్లి బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, శేర్లింగంపల్లి నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు పుట్ట శివశంకర్, బిసి సంఘ నాయకులు వెంకట నరసింహ రావు, నాగమల్లేశ్వర రావు, టైలర్ మల్లేష్. కే.రాఘవేంద్ర చారి తదితరు బీసీ నాయకులు అందరిని తీసుకొని రావాలని ఆహ్వానించరు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు కులాల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనారిటీ సోదర, సోదరీమణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలియజేశారు.

# అధ్వానంగా సింగూరు రోడ్డు



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూలై 22** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలో గల పుల్కల్ సింగూరు కు వెళ్లే దారిలో తాడ్ దాన్ పల్లి సింధూర వెంచర్ వద్ద గుంతల మయంగా ఉంది వాహనాలు ప్రయాణించే ఈ రోడ్డుపై గుంతలు కంకర తేలాయి దీనికి తోడు సుల్తాన్పూర్ శివారులో గల క్రషర్ లో నడిచే భారీ వాహనాలు నడవడంతో రోడ్డు ధ్వంసం అయితుందని గ్రామస్తులు తెలిపారు దీనికి తోడు వర్షం పడడంతో ఆ నీరు గుంతల్లో నిలుస్తుంది ద్విచక్ర వాహనదారులు కార్లు ఆటోల్లో ప్రయాణించేవారు ఈ గుంతలో పడి గాయల పాలు అవుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు

# అలీ తలబ్ చెరువు పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లీ జులై 22 వాస్తవ తెలంగాణ** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు అలుగు తూము నిర్మాణం వ్యర్థ నీరు పైప్ లైన్ పనులను ఇరిగేషన్ అధికారులు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు . ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ, డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామనరు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ లక్ష్మినారాయణ, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హెచ్ఎండబ్ల్యూఎస్ సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ ఎంపీడీవో వెంకయ్య





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఈనెల 25 నుంచి వచ్చేనెల 10 వరకు రేషన్ కార్డులను మండల కేంద్రంలో పంపిణీ చేయనున్నారని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, డిటి, ఎంపిఓ, తో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు వేగవంతం చేయాలని, అదేవిధంగా వనమహోత్సవం విజయవంతం చేయాలన్నారు, సీసనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయి కవిత ఫైర్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతున్న మాటలు బాధాకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గతంలోనే పంపించినప్పటికీ రాష్ట్రపతి వద్ద పెండింగులో పెట్టి తిరిగి పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో నేడు ఆమె మీడియాతో మాట్లాడుతూ, బిల్లుకు మతపరమైన రంగు పులిమి బీజేపీ బిల్లును పాస్ చేయడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసని, తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ మరో రకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ 50 శాతానికి పైగా రిజర్వేషన్లను అమలు చేస్తోందని కవిత వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి న్యాయస్థానాల పరిధిలో ఉందని సాకులు చెబుతోందని



విమర్శించారు. బీసీ బిడ్డలను రిజర్వేషన్లకు దూరంగా ఉంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఆయన ఈ రోజు కూడా ఢిల్లీకి వెళుతున్నారని, దేశ రాజధానికి వెళ్లడంలో ఆయన ఇప్పటికే అర్ధ సెంచరీ సాధించారని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గట్టిగా మాట్లాడాలని సూచించారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదని తెలిపారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను వారు కోరుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బీసీ బిడ్డలు వారిని వదిలి పెట్టరని హెచ్చరించారు.

### అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపులు

# అప్రమత్తమైన పోలీసులు




అహ్మదాబాద్: దేశంలో బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అహ్మదాబాద్ విమానాశ్రయానికిఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు సోదాలు చేపట్టారు. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఉదయం బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎయిర్‌పోర్ట్‌లో సోదాలు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అయితే, ఇప్పటి వరకూ జరిపిన సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శరద్ సింఘాల్ తెలిపారు. ఎయిర్‌పోర్ట్ వద్ద ప్రస్తుతం తనిఖీలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

# దేశ సేవ కోసం వెళ్లి తిరిగిరాని లోకాలకు

ఆదిలాబాద్: మాతృభూమి రుణం తీర్చుకునేందుకు ఆర్మీలో చేరిన వర్తమాన్నూర్ గ్రామానికి చెందిన నలువాల ఆకాష్ (23) శిక్షణలో భాగంగా 20 కిలోమీటర్ల పరుగు సాధనలో కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటనతో కుటుంబంలో అంతులేని శోఖాన్ని మిగిల్చింది. ఆ యువకుడికి దేశ సేవ చేయాలన్న కోరిక తీరక ముందే అనంతలోకాలకు వెళ్లిపోయాడు. ఆకాశ మృతదేహాన్ని చూసి తల్లి గుండెలవిసేలా రోదించడం అందరినీ కంటతడి పెట్టించింది. ఇచ్చోడ మండల కేంద్రం నుండి వర్తమాన్నూర్ స్వగ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల పొడవునా అంతిమయాత్ర నిర్వహించారు. బజార్హత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామానికి చెందిన ఆకాష్ దేశసేవ చేయాలనే ఆకాంక్షతో ఆర్మీ జవాన్ గా ఎంపికై అస్సాం రెజిమెంటల్ విభాగంలో ఉద్యోగం చేస్తున్నాడు. శిక్షణ శిబిరంలో ఉన్న సమయంలో పరుగు సాధనలో పాల్గొని అలసటతో



కుప్పకూలాడు. ఆ తర్వాత అక్కడే ఆర్మీ ఆసుపత్రికి తరలించగా డిహైడ్రేషన్ కు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆయన మృతదేహం మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రానికి చేరుకోగానే వేలాదిమంది యువకులు, వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి నివాళులర్పించారు. ఇచ్చోడ మండల కేంద్రం నుండి వర్తమాన్నూర్ స్వగ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల పొడవునా అంతిమయాత్ర నిర్వహించారు. యువకులు జాతీయ పతాకాలతో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించి వీర సైనికునికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వగ్రామమైన వర్త మన్నూరు లో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సహచర జవాన్లు గౌరవ వందనం చేసి వీడ్కోలు పలికారు.

# బాలికపై లైంగిక దాడి నిందితుడిని అరెస్టు



రాజేంద్రనగర్, : శంషాబాద్మున్సిపాలిటీ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధి బెంగళూరు జాతీయ రహదారి బ్రిడ్జి కింద పదేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగింది. గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ అలియాస్ ఇర్ఫాన్ హుస్సేన్ కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం శంషాబాద్ కు వలస వచ్చాడు. తెల్లవారుజామున అతడు మద్యం మత్తులో శంషాబాద్ పట్టణంలోని ఇందిరా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ కింద పదేళ్ల బాలికపై లైంగిక దాడికి వడిగట్టాడు. స్థానికులు కుటుంబ సభ్యుల సమాచారంతో ఇన్‌స్పెక్టర్ బాలరాజు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అరెస్టు చేశారు. బాధితురాలు స్థానికంగా కుటుంబ సభ్యులతో కలిసి యాచిస్తూ జీవనం సాగిస్తూ ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు. బాలికను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించిన పరీక్షలు నిర్వహించగా బాలికపై అత్యాచారం జరిగినట్టు వైద్యులు నిర్ధారించారు.

# కేంద్ర నిర్లక్ష్యమే పహల్గామ్‌లో ఉగ్రదాడికి కారణం :సీపీఐ నారాయణ

హైదరాబాద్ :జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. మంగళవారం పహల్గామ్ లో సయ్యద్ అజీజ్ పాషా తో కలసి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఇక్కడ ప్రతి రెండు వందల గజాలకు ఒక ఆర్మీ క్యాంపు ఉందని చెప్పారు. ఇలాంటి చోట ఉగ్రవాదులు విచ్చల విడిగా కాల్పులకు తెగ బడ్డారు అంటే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్నో అనుమానాలుఆపరేషన్ సిందూర్ పై ఎన్నో అనుమానాలు ఉన్నాయని నారాయణ అన్నారు. ఈ అనుమానాలు నివృత్తి కావాల్సి ఉందన్నారు. ఈ మేరకు పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ పై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఏమి జరిగిందనేది తెలియాలని వెల్లడించారు.



నారాయణ ఘటన జరిగిన తర్వాత పార్లమెంట్‌లో చర్చ జరగకుండానే.. ఎంపీల బృందాన్ని ప్రపంచం అంత పంపించారని అన్నారు. ఇదేమన్న విహారయాత్ర అని ప్రశ్నించారు. తాము ఏడు యుద్ధ విమానాలను కూల్చివేశామని పాకిస్తాన్ చెప్పుకుం టుందని, సర్జికల్ స్ట్రైక్ వాళ్లు చేయలేదని చెబుతోందని తెలిపారు. మన వైపు నుంచి మాత్రం విజయం సాధించామని చెబుతున్నారని పేర్కొన్నారు. వీటిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, అప్పుడు ప్రజలకు ఒక విశ్వాసం వస్తోందన్నారు.

# కొత్తగూడెం అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్, జూలై 22 : ప్రతీ క్షణం కొత్తగూడెం ప్రాంతాభివృద్ధి కోసమే కృషి చేస్తున్నట్లు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన 'మహిళా శక్తి సంబురాలు' కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, ప్రమాద బీమా, బ్యాంక్ లింకేజీ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయమని సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నట్లు, హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాజీపడబోనని తెలిపార. ప్రతీ మహిళకు సంక్షేమం, ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసే పథకం అందేలాగా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యాచందన, అదనపు డీఆర్డీఓ నీలేశ్, మెప్మా డీఎంసీ రాజేశ్, ఏడీఎంసీ చంద్రశేఖర్, సెర్ప్ ఏపీఎంలు, ఓబీలు, గ్రామ దీపికలు, మెప్మా సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు. భోజనాల వద్ద గందరగోళం సమావేశ ప్రాంగణం ఆవరణంలో మహిళలకు ఏర్పాటు చేసిన భోజనాల వద్ద గందరగోళ పరిస్థితి నెలకొంది. అన్నం, కూరలు వడ్డించేవారు లేక, డీఆర్డీఓ సిబ్బంది సరైన ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు భోజనాల కోసం మహిళలు ఇబ్బందులు పడుతుంటే, అధికారులు, సిబ్బంది వేదికపై ఫొటోలు దిగేందుకే ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో మహిళలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# మానవ అక్రమ రవాణా ముఠా అరెస్ట్ 36 మందికి విముక్తి

నల్లగొండ నీలగిరి, జూలై 22 : గత కొంతకాలంగా కృష్ణ నది పరివాహక ప్రాంతంలో చేపల వ్యాపారం కోసం ఇతర ప్రాంతాల నుండి వ్యక్తులను అక్రమ రవాణా చేస్తున్న 8 మందితో కూడిన ముఠాను అరెస్టు చేసి, వెట్టి చేస్తున్న 36 మందికి విముక్తి కల్పించి వారి సొంత ప్రాంతాలకు తరలించినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీ, కార్మిక శాఖ అధికారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% ఆధిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మనుషులను అక్రమ రవాణా చేస్తూ, వారితో వెట్టి చాకిరి చేయిస్తూ ఎలాంటి జీతాలు ఇవ్వకుండా వాళ్లను భయానికి గురి చేస్తూ, పని వేళలు పాటించకుండా, చేపలు పట్టిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్న వ్యక్తుల చెర నుండి 32 మంది కార్మికులు, నలుగురు బాల కార్మికులు మొత్తం 36 మందిని రెస్క్యూ చేసినట్లు చెప్పారు. పీఏ పల్లి మండలం బనాలకుంట గ్రామానికి చెందిన వడ్త్య జవహర్ లాల్, పాయతండాకు చెందిన రమావత్ రమేశ్, ఏపీలోని అనకాపల్లికి చెందిన మైలపల్లి శివ, కారే సింహాచలం, వంక విశాఖ అలియాస్ ఇషాక్, నేరేడుగొమ్ము మండలం వైజాక్ కాలనీకి చెందిన ఎరిపల్లి బాబుజీ అలియాస్ బావొజి, చాపల తాతారావు, చాపల బంగారిలు నాగార్జునసాగర్ లో చేపల వ్యాపారం చేస్తుంటారు. జవహర్ లాల్, రమేశ్, శివలు హైదరాబాద్‌కు




చెందిన రాజు, జగన్ విజయవాడకు చెందిన వెంకన్న, లోకేశ్‌ను ఏజెంట్లుగా నియమించుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, బిహార్, ఒడిశా రాష్ట్రాల నుండి హైదరాబాద్, విజయవాడ లాంటి ప్రాంతాలకు వలస వచ్చిన వారిని టార్గెట్‌గా చేసుకుని ఉపాధి కల్పిస్తామని నెలకు రూ.15 వేల జీతం, రోజుకి కేవలం 2 గంటల పని, ఉచిత ఆహారంతో పాటు మద్యం ఇస్తామని మాయ మాటలు చెప్పి ఇక్కడకు తీసుకు వస్తారని చెప్పారు. వారిని విజయవాడ, హైదరాబాద్ నుండి దేవరకొండలోని మల్లేపల్లికి పంపుతారని చెప్పారు. మల్లేపల్లిలో వీరిని ఇక్కడున్న చేపల వ్యాపారులు తమ వెంట తీసుకు వెళ్తారు. రాత్రి సమయంలో బైక్‌లపై బాణాలకుంట, వైజాక్ కాలనీలోకి తీసుకెళ్లి వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, ఆధార్ కార్డులు తీసుకుని కృష్ణా నదీలోని ఐలాండ్‌లకు పంపిస్తారని చెప్పారు. ఎలాంటి సదుపాయాలు లేని ఐలాండ్‌లో కేవలం ప్లాస్టిక్ కవర్ ఇచ్చి అక్కడి నుండే చేపలు పట్టాలని ఆదేశిస్తారు. చుట్టూ నీరు ఉండడం వల్ల వారు తప్పించుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. ప్రతిరోజు వారిని చేపలు పట్టడం, చేపల వలలు లాగడం లాంటి పనులకు వినియోగిస్తారని చెప్పారు. కేవలం రెండు పూటలు మాత్రమే భోజనం అందిస్తారన్నారు. పని భారం ఎక్కువైందని, పనికి డబ్బులు ఇవ్వాలని కోరితే చిత్రహింసలు పెడుతూ వాతలు కూడా పెడతారని తెలిపారు. విజయవాడ, హైదరాబాద్‌లో ఏజెంట్లుగా ఉన్న రాజు, జగన్, లోకేశ్, వెంకన్న పరారీలో ఉన్నారని, త్వరలో అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. ఎవరితోనైనా వెట్టి చేయిస్తే చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దేవరకొండ ఏఎస్పీ మౌనిక, కార్మిక శాఖ అధికారి అరుణకుమారి, సీడబ్ల్యూసీ చైర్మన్ చింతకృష్ణ, బాలల పరిరక్షణ అధికారి కేసాని గణేశ్ గౌడ్, సీఐలు నవీన్, బీసన్న, ఎస్ఐలు దొరెపల్లి నర్సింహులు, నాగేంద్రబాబు సిబ్బందిపి. మహేశ్, ఆర్. రాజు, ప్రశాంత్, వై. నరేందర్‌రెడ్డిపాల్గొన్నారు

# కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌కు విశేష స్పందన పేద ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం



మహబూబాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఏటా నిర్వహిస్తున్న గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. పేద ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించేందుకు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూఎస్ సెల్‌కు చెందిన సంతోశ్ రోకండ్ల ముందుకొచ్చి.. రూ.1,40,000 లు అందజేశారు. మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుతున్న పేద ఎంబీబీఎస్ విద్యార్థి సింహాద్రి చదువు కోసం ఆర్థిక సాయం అందించాలని ఇటీవల కేటీఆర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ స్ఫూర్తితో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూఎస్ సెల్‌కు చెందిన సంతోశ్ రోకండ్ల ముందుకొచ్చారు. ఇవాళ సంతోశ్ కుటుంబసభ్యులైన రోకండ్ల జ్యోతి ఇవాళ కేటీఆర్‌ను కలిసి, ఆయన చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థి సింహాద్రికి రూ.1,40,000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతోశ్‌ను కేటీఆర్ అభినందించారు.

# పెద్ద బ్లాక్‌మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడుస్తోంది సీఎం రేవంత్ రెడ్డిపై ఎర్రబెల్లి విమర్శలు

హైదరాబాద్ : ఎం రేవంత్ రెడ్డి హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు దిశగా ఎంపీటీసీల క్లస్టర్ల వారీగా సన్నాహక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బం దులు పడుతున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు



తెలిపారు. కనీసం సాగునీరు కూడా అందించడం లేదని.. వారం రోజుల్లో సాగునీరు ఇవ్వకపోతే పాదయాత్ర చేసి సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. పెద్ద బ్లాక్‌మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవడం చాలా బాధాకరమని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారని తెలిపారు.

# చిత్తూరు రైతుకు చింత తీరినట్టే

## తోతాపురి మామిడికి కనీసం భరోసా

**క్వింటాలు రూ.1490లు చెల్లింపు**

**ఏపీ కేంద్రం సర్కార్లు సగం సగం**

**1,62 లక్షల టన్నులు కొనుగోళ్లుకు అవకాశం**



**న్యూఢిల్లీ,:** ఆంధ్రాలోని తోతాపురి మామిడి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. 2025%-%26 సంవత్సరానికి కనీస మద్దతు ధర చెల్లింపును కేంద్రం ఆమోదించించింది. కేంద్రం నిర్ణయంతో ఏపీలో 1.62 లక్షల టన్నుల మామిడి కొనుగోలుకు అవకాశం లభించింది. మామిడి రైతులకు క్వింటాల్‌కు రూ.1,490.73లు చెల్లించనున్నారు. 50 :50 నిష్పత్తితో కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఈ మద్దతు ధర చెల్లించనున్నాయి. ఈ మేరకు.. ప్రధాని నరేంద్ర మోడీ, వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ చర్య ధరల పతనం దెబ్బ నుంచి మామిడి రైతులను కాపాడటానికి అవకాశం లభించిందన్నారు. ఈ చర్య న్యాయమైన రాబడిని నిర్ధారిచండంతో పాటూ గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధన్‌ఖడ్ రాజీనామాపై స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం



**వెలగపూడి :** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఇక, ధన్‌ఖడ్ రాజీనామాపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ నిష్పాక్షికత, నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించారని జనసేనాని కొనియాడారు."గౌరవనీయులైన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ జీ, మీరు భారత్‌కు అంకితభావంతో విలువైన సేవ చేసినందుకు మీకు ధన్యవాదాలు. మీ పదవీకాలం అంతా మీరు ఉపరాష్ట్రపతి పదవి గౌరవాన్ని అచంచలమైన నిబద్ధతతో నిలబెట్టారు. రాజ్యాంగ విలువలను కాపాడారు. దయ, నిష్పాక్షికత, సమగ్రతతో మీరు బాధ్యతలు నిర్వహించారు. రాజకీయ ఒత్తిడి లేకుండా మీ నిర్భయమైన అభిప్రాయాల వ్యక్తీకరణ ప్రజా జీవితానికి ఒక ఉన్నత ప్రమాణాన్ని నిర్దేశించింది. గౌరవనీయమైన పాత్ర నుంచి వైదొలగుతున్న మీకు మంచి ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతమైన జీవనం ఉండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని పవన్ తన పోస్టులో రాసుకొచ్చారు.కాగా, జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11 నుంచి భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు అందుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా సేవలు అందించారు. అంతకుముందు, ఆయన 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. తన రాజీనామాకు ముందు, ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు రాజ్యసభ ఛైర్మన్‌గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఆయన రాజకీయ పక్షాలను కోరారు.

# రోజా ఆడదో మగదో కూడా తెలియదు

## జనసేన ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**తాడేపల్లిగూడెం :** మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా సెల్వమణిపై తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా ఆడదో.. మగదో కూడా తెలియడం లేదని విమ ర్శించారు. నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఓ కార్య క్రమంలో బొలిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలే చెప్పాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మంచి చేస్తుందని చెప్ప కపోతే రప్పా రప్పాగాళ్లు రోడ్లెక్కి మాట్లాడుతున్నారని విమ ర్శించారు.ఎమ్మెల్యే నా కొడుకులు అని రోజా అంటున్నారని.. అసలు అది ఆడదో.. మగదో తెలియదని బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ కూడా రోజా కొడుకేనా అని ప్రశ్నించారు. జగన్ కూడా ఎమ్మెల్యేనే కదా అని అన్నారు. చం ద్రబాబు కూడా ఆమె కొడుకేనా.. ఆయన కూడా ఎమ్మెల్యేనే కదా అని తెలిపారు. ఆయన వయసెంతా.. ఈమె వయసెంతా.. నా వయసెంతా.. ఆమె వయసెంతా అని ప్రశ్నించారు.కొంతమంది కాపులను ఉసిగొల్పి ఇష్టమొచ్చినట్లు మాట్లాడిస్తున్నారని బొలిశెట్టి అన్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని వంటి పనికి మాలినోళ్లంతా బయటకొచ్చి.. దమ్ముంటే అరెస్టు చేసుకోమని అంటున్నారని విమర్శించారు. వీళ్లంతా ఇండ్లలో ఉండే ఆడోళ్లని తిట్టి.. చంద్రబాబును తిట్టి.. కన్నాలేసి.. ఇవాళ కక్ష సాధింపు పేరుతో జైలుకు పంపిస్తున్నామని అంటున్నారని మండిపడ్డారు. వీళ్లు ఒక్కొక్కరి వెనకాల వేల కోట్ల కుంభకోణాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని.. రాబోయే రోజుల్లో జగన్‌ను కూడా అరెస్టు చేస్తారని జోస్యం చెప్పారు. అందరు మామూలు దొంగలైతే.. జగన్ గజదొంగ అని విమర్శించారు. జగన్ లిక్కర్‌లో మొత్తం దోచుకున్నాడని.. గనులు దోచుకున్నాడు.. ఇసుక దోచుకున్నాడు.. అడవిని దోచుకున్నాడని తెలిపారు.కూటమి నేతలపైనా బొలిశెట్టి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ధర్మం ప్రకారం అన్ని పార్టీలకు సమాన హక్కులు ఉండాలని ఆయన అన్నారు. అసలు జనసేన 21 నియోజకవర్గాల్లో ఏం జరుగుతుందో తెలుసా అని ప్రశ్నించారు. అందర్నీ ఒక దగ్గర కూర్చోబెట్టి డిబేట్ పెడితే తమ బాధేంటో అర్థమవుతందని చెప్పారు. మ నందరం కలిసి ఉంటేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, లేదంటే ఐదేళ్ల అడుక్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ప్రజాప్రతినిధులపై మరోసారి

# రెచ్చిపోయిన రోజా



**విజయవాడ:** ప్రజాప్రతినిధులపై వైసీపీ మాజీ మంత్రి రోజా మరోసారి రెచ్చిపోయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నామని టీడీపీ, జనసేన నేతలు ఇష్టం వచ్చినట్టు వైసీపీ శ్రేణులపై కేసులు పెట్టి దాడులు చేస్తే తాము వంద రెట్లు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించ్చారు. అయితే, ఆమె నోటి దురుసుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.టీడీపీ, జనసేన శ్రేణులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలపై ఏ మాత్రం గౌరవం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు. రోజా తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధి శూన్యమని, సభ్యసమాజం తలదించుకునేలా నోరు పారేసుకోవడమే ఆమె పని టీడీపీ నేతలు అంటున్నారు. కాగా, వైసీపీ హయాంలో మాజీ మంత్రి రోజా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమె త్వరలో అరెస్ట్ అవ్వడం ఖాయమని టీడీపీ కీలక నేతలు అంటున్నారు.

# సమస్యలను పరిష్కరించండి

## ఆర్ బీ ఛైర్మన్ కు ఎంపీ కేశినేని విజ్ఞప్తి





**విజయవాడ:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధులను రైల్వే శాఖ ద్వారా త్వరితగతిన విడుదల చేయించాలని రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ కు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ ను రైల్ భవన్ లోని ఆయన కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ ఇవాళ కలిసి విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ తో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు.విజయవాడ రైల్వే డివిజన్‌లో పెండింగ్ లో వున్న లెవెల్ క్రాసింగ్ నెం.316 (విజయవాడ గుణదల), లెవెల్ క్రాసింగ్ నెం. 147 (రాయనపాడు కొండపల్లి), లెవెల్ క్రాసింగ్ నెం.148 (విజయవాడ రాయనపాడు), లెవెల్ క్రాసింగ్ నెం.8 (విజయవాడ –రామవరప్పాడు), వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్ ఓ బీ), రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్ యూ బి ఎస్) నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు అలాగే అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన రూ.836.47 కోట్ల నిధులను రైల్వే శాఖ తొందరగా విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తులపై రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ సానుకూలంగా స్పందించటమే కాకుండా వెంటనే సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్ చేసి తగిన ఆదేశాలు జారీ చేశారు.

# టీటీడీ కీలక నిర్ణయాలు సైబర్ నేరాల

## నియంత్రణకు క్రైమ్ లాబ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



**తిరుమల :** టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. అన్నమయ్య భవనంలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వివరించారు.తిరుమలలో మూడో క్యూకాంప్లెక్స్ నిర్మాణ అవసరంపై చర్చించి, నిర్మాణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం కమిటీ, టీటీడీ ఆలయాల నిర్మాణాలపై విధివిధానాలపై అధ్యయనానికి సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి, శ్రీవారి సేవలో ప్రొఫెషనల్స్ వినియోగానికి ఆమోదం, సైబర్ నేరాల నియంత్రణకు సైబర్ క్రైమ్ లాబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.పారిశుద్ధ్యం నిర్వహణ మరింత మెరుగుకు చర్యలు, తిరుమలలో పరిపాలనా భవనం నిర్మాణానికి నిర్ణయం.. ఒంటిమిట్ట కోదండరాముడి ఆలయంలో నిత్యాన్నదానం కోసం రూ. 3.45 కోట్లు కేటాయించాలని, కడపలో పురాతన శివాలయం జీర్ణోద్ధరణకు తీర్మానం చేశామని చెప్పారు. 600 మంది వేదపారాయణదారులకు సంభావన కోసం రూ. 2.16 కోట్లు , 142 మంది డ్రైవర్ల క్రమబద్ధీకరణ, శ్రీవాణి నిధులతో భజన మందిరాల నిర్మాణాలకు అనుమతినిస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో టీటీడీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# జక్కంపూడి రాజా దీక్ష భగ్నం హౌస్ అరెస్ట్



**రాజమండ్రి :** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆమరణ దీక్షను పోలీసులు ముందుగానే భగ్నం చేశారు. రాజమండ్రి లోని ఏపీ పేపర్ మిల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆయన నుంచి ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధమయ్యారు. పేపరు మిల్లు గేటు ఎదురుగా ఉన్న కళ్యాణమంటపంలో దీక్ష చేయడానికి ఆయన ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సమయంలో అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న పోలీసులు ఆయనను, 50మంది అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. జక్కంపూడిని ఇంటికి తరలించి, హౌస్ అరెస్ట్ చేశారు.రాజమండ్రిలో సెక్షన్ 30, సెక్షన్ 144 అమల్లో ఉందని, పేపర్ మిల్లు సమీపంలో ఎవరూ ఆందోళనలు చేపట్టవద్దని పోలీసులు హెచ్చరించారు. ప్రస్తుతం జక్కంపూడి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు అంతకుముందు మీడియాతో రాజా మాట్లాడుతూ పేపర్ మిల్లు కార్మికులకు వేతన ఒప్పందం, ఇతర సౌకర్యాల కల్పన విషయంలో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా యాజమాన్యం నిరంకుశత్వంగా వ్యవహరిస్తోందని చెప్పారు.కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిందని పేపరు మిల్లు కార్మికుల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినప్పటికీ యాజమాన్యంతో వారి చర్చలు సఫలీకృతం కాలేదని అన్నారు. యాజమాన్యంతో తాము అమీతుమీ తేల్చుకుంటామని చెప్పారు. ఈ క్రమంలో ఆయన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేశారు.


# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

## రెండోసారి గేట్లు ఎత్తిన అధికారులు.



**శ్రీశైలం :** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతున్నది. ఈ క్రమంలో అధికారులు రెండోసారి ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఒక గేటును పది అడుగుల మేర ఎత్తడంతో కృష్ణమ్మ ఉరకలు వేస్తూ సాగర్ వైపు వెళ్తున్నది. ప్రస్తుతం జలాశయానికి 87,535 క్యూసెక్కులు ఉన్నది.శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం ఎగువన ఉన్న జూరాల ప్రియదర్శిని డ్యామ్ నుంచి, సుంకేశుల నుంచి వరద వస్తున్నది. మొత్తం జలాశయం నుంచి 94,916 క్యూసెక్కులు విడుదల అవుతున్నది. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.90 అడుగుల మేర నీరుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలె కాగా.. ప్రస్తుతం 209.1579 టీఎంసీల నీరుంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

# నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి పోలీసుల నోటీసులు




**నెల్లూరు:** మాకు భయమంటే ఏంటో తెలీదంటూ బీరాలు పోయిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ భారీ షాక్ తగిలింది. టీడీపీ మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యేకు కోవూరు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 25న విచారణకి హాజరు కాకోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ ఓ సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత ప్రసన్న కుమార్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా పోలీసుల నుంచి నోటీసులు అందుకున్నారు. అసభ్యకర పదజాలంతో మహిళా ఎమ్మెల్యేపై ప్రసన్నరెడ్డి ఆరోపణలు చేయడంపై హైకోర్టు కూడా సీరియస్ అయింది. అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజు తనను తాను సమర్థించుకుంటూ ప్రసన్నకుమార్ స్టేట్ మెంట్ ఇవ్వడాన్ని ఖండిస్తూ.. బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. లోని 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించారని ఆదేశాలు జారీ చేసింది.ఇదిలా ఉంటే, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాలో ఉంది నల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రక్తం.. మాకు భయం అంటే ఏంటో తెలీదు. ఎంత దూరం వెళ్లేందుకైనా సిద్ధమని పేర్కొన్నారు. నేను ఎక్కడికీ పారిపోనని.. అవసరమైతే పోలీసులు ఇప్పుడే వచ్చి అరెస్ట్ చేసుకోవచ్చని కామెంట్ చేశారు. కాగా, ప్రసన్నపై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు ఏడేళ్లలోపు శిక్ష పడేవని తెలుస్తోంది.

# ఉపరాష్ట్రపతి జగదీప్ రాజీనామాకు వెనుక ఏం జరిగిందో మీకు తెలుసా



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ గత రాత్రి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. కానీ ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు అంటున్నారు. ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటన లుఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజీనా మాకు మూలంజస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాస౦లో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభలో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రం నుంచి ఫోన్..ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదిం చడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రం నుంచి ధన్‌ఖర్‌కు ఫోన్ కాల్ వచ్చిందని, ఆ సంభాషణ తీవ్ర వాగ్వాదం గా మారిందని తెలిసింది. ఈ వాగ్వాదంలో ధన్‌ఖర్ తన పదవి అధికారాలను ప్రస్తావించారని తెలుస్తోంది.కేంద్రంతో విభేదాలు ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. గత రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు.సపోర్ట్ చేసిన వారికి..తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67( ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సపోర్ట్ చేసిన, సహకారం అందిం చిన వారికి ధన్‌ఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధాన మంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపా రు.దీనికి ముందు సంచలన ప్రకటన..జూలై 10న జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉపరా ష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దైవ నిర్ణయానికి లోబడి, 2027 ఆగస్టులో ఏం చేయాలో స్పష్టంగా తెలుసుకుని పదవీ విరమణ చేస్తా అంటూ భావోద్వేగంగా చెప్పారు. ఈ క్రమంలోనే ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటన చేసి అనేక మందికి షాక్ ఇచ్చారు. దీంతోఈరాజీనామా గురించి జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

# ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 'సూపర్ పోలీస్' కాదు




**చెన్నై:** తమ దృష్టికి వచ్చే అన్నింటినీ విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 'సూపర్ పోలీస్' కాదని మద్రాసు హైకోర్టు ఖండించింది. 2006లో నేలబొగ్గు కేటాయింపులో జరిగిన అవినీతికి సంబంధించి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో, నగరానికి చెందిన ఆర్కేఎం పవర్‌జెన్ సంస్థకు వ్యతిరేకంగా సీబీఐ కేసు నమోదుచేసింది. అలాగే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదుచేసింది.ఈ కేసులో సీబీఐ దాఖలుచేసిన అదనపు నివేదిక ఆధారంగా జనవరిలో ఆర్కేఎం పవర్‌జెన్ సంస్థకు సంబంధించిన ప్రాంతాల్లో తనిఖీలు చేసిన ఈడీ, ఈ సంస్థకు చెందిన రూ.901 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను స్తంభింపజేసింది. ఈడీ చర్యలకు వ్యతిరేకంగా ఆర్కేఎం సంస్థ మద్రాసు హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు ఎంఎస్ రమేష్,వి.లక్ష్మీనారాయణన్‌లతో కూడిన ధర్మాసనం విచారించి జారీ చేసిన ఉత్తర్వుల్లో... ఈ కేసులో ఎలాంటి ఫిర్యాదు నమోదుకాలేదు. తమ దృష్టికి వచ్చే ప్రతిదానిని దర్యాప్తు చేసేందుకు ఈడీ సూపర్ పోలీస్ కాదని ఖండిస్తూ, సంస్థ డిపాజిట్లు స్తంభింపజేస్తూ జారీచేసిన ఈడీ ఉత్తర్వులు రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు.

# ఆపరేషన్ సిందూర్ పై చర్చకు విపక్షాల పట్టు



**న్యూ ఢిల్లీ :** లోక్‌సభ, రాజ్యసభలో నేడు ప్రారంభమైన కొన్ని నిమిషాల వ్యవధిలోనే వాయిదా పడ్డాయి.. ముందుగా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడగా, ఆ తర్వాత కూడా విపక్షాల నిరసనలు కొనసాగడంతో ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.. కాగా స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన నేడు ప్రారంభమైన లోక్‌సభ ప్రారంభమైన నిమిషాల్లోనే విపక్ష సభ్యుల ఆందోళన వాయిదా తీర్మానాలు చర్చించాలని పట్టు పట్టారు..కాంగ్రెస్ సహా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనలు చేయడంతో, దిగువ సభ కార్యకలాపాలలను తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అయితే తిరిగి సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో, స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు . తిరిగి సమావేశమైన ఉభయ సభలలో విపక్షాలు మెట్టు దిగకపోవడంతో రేపటికి సభ కార్యక్రమాలను వాయిదా వేశారు.రాజ్యసభలోనూ సేమ్ సీన్ .ప్రతిపక్ష పార్టీల ఆందోళనల మధ్య రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడ్డాయి. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సోమవారం రాత్రి ఆకస్మిక రాజీనామా చేయడంపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఎగువ సభ ఉదయం కార్యకలాపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తరువాత కూడా నిరసనలు కొనసాగడంతో మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేశారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ధన్‌ఖడ్ రాజీనామా, బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ అంశాలపై చర్చ చేపట్టడానికి ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను హరివంశ్ తిరస్కరించారు. దీంతో సభ్యులు సభలోనే ఆందోళన చేపట్టారు..తొలిరోజున ప్రతిపక్షాలు.. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు డిమాండ్ చేయడంతో ఉభయ సభలు వాయిదా పడిన సంగతి తెలిసిందే. తొలిరోజు నిరసనల మధ్యనే రాజ్యసభ.. షిప్పింగ్ డాక్యుమెంటేషన్ చట్టాలను ఆధునీకరించే లాడింగ్ బిల్లును విజయవంతంగా ఆమోదించింది . హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ సిన్హాపై మోపిన అభిశంసనపై రాజ్యసభలో ప్రసంగించిన అనంతరం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు.నెల రోజులు వర్షాకాల సమావేశాలు జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఆగస్టు 12 నుండి ఆగస్టు 17 వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విరామం ఉంటుంది. ఆగస్టు 18న తిరిగి సమావేశాలు ప్రారంభం కానున్నా యి. ఇదిలా ఉండగా తాజాగా జస్టిస్ యశ్వంత్ వర్మపై మోపిన అభిశంసన తీర్మానంపై ఐయూ ఎంఎల్ ఎంపీ ఈటీ మహమ్మద్ బషీర్ మాట్లా డుతూ, ఈ అభిశంసన చాలా ముఖ్యమైనది. ఆ న్యాయమూర్తి వ్యవహారాల కారణంగా భారత న్యాయవ్యవస్థ స్థితి మరింత దిగజారింది. అందుకే తాము దీనిపై మెమోరాండంను స్పీకర్‌కు సమర్పి ంచామన్నారు. ప్రభుత్వం దీనిపై స్పందిస్తుందని ఆశిస్తున్నామని బషీర్ పేర్కొన్నారు.పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనల హోరు.బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో ఓటర్ల జాబితాను సవరించడానికి వ్యతిరేకంగా పార్లమెంట్ భవనం ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. లోక్‌సభ లో ప్రతిపక్ష నాయ ౹కుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ , సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సహా ప్రతిపక్ష ఎంపీలంతా ఈ నిరసన ప్రదం్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎంపీలు నినాదాలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో ఎన్నికల సంఘం అధికార బీజేపీ వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగించిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# బీజేపీ ఎవరినీ మోసం చేసే మోసపోయే పార్టీ కాదు



**చెన్నై:** బీజేపీ ఎవరినీ మోసం చేసే పార్టీ కాదని, అలాగని మోసపోయే పార్టీ కాదని బీజేపీ నేత అన్నామలైతెలిపారు. కోయంబత్తూర్ నుంచి నగరానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ... మా పార్టీకి ఒక లక్షణం ఉందని, మేము ఎవరినీ ఓడిం చమని, ఏ పార్టీని కిందకు నెట్టి ఎదగాలని కోరుకోమన్నారు. అదే సమయంలో మేము బలపడానికి కోరుకుంటామన్నారు. ఈ కూటమి ఏర్పాటులో తన ప్రమేయం లేదన్నారు. కానీ, డీఎంకేను గద్దెదిం పాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. కూట మికి వ్యతిరేకంగా తాను ఎన్నడూ మాట్లాడలేదన్నారు.కోయంబత్తూర్‌లో ఎడప్పాడి పళనిస్వామి తన పర్యటన ప్రారంభించిన సమయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర సహాయ మంత్రి పాల్గొన్నారన్నారు. నాకంటూ ఒక మర్యాద ఉందని, ఆహ్వానం లేకుండా అనవసర వేదికలకు వెళ్లనన్నారు. పదవుల కోసం తాను ఎన్నడూ వెంటపడలేదని, రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఉల్లిపాయ వంటిదని మాత్రమే అన్నానని అన్నామలై పేర్కొన్నారు.

# నూతన పోలీస్ బాస్ కోసం జాబితా సిద్ధం



**చెన్నై:** నూతన పోలీస్ బాస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్వేషణ మొదలుపెట్టింది. ప్రస్తుత డీజీపీ శంకర్ జివాల్ పదవీకాలం ఆగస్టు 30తో పూర్తి కానుండడంతో నూతన డీజీపీ కోసం సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితా పంపించేందుకు సన్నాహాలు చేపడుతోంది. శంకర్ జివాల్ పదవీ కాలాన్ని పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని పోలీసు వర్గాలు భావించినా, వచ్చే ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా నూతన పోలీస్ బాస్‌ను ఎంపిక చేసేందుకే ప్రభుత్వం మొగ్గు చూపినట్లు సమాచారం.సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన మార్గదర్శకాల మేరకు సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితా సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఆ జాబితాను త్వరలో యూపీఎస్సీకి పంపించనుంది. డీజీపీ హోదా కలిగిన ఎనిమిదిమంది సీనియర్ అధికారుల జాబితాలో ముందు వరుసలో సీమా అగర్వాల్, రాజీవ్ కుమార్, సందీప్ రాయ్ రాథోడ్ వున్నారు. అయితే ఈ ముగ్గురూ ప్రస్తుతం కేంద్ర సర్వీసుల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు. తరువాత ప్రమోద్‌కుమార్, అభయ్ కుమార్ సింగ్ వున్నప్పటికీ వారి పదవీ కాలం ఆరు నెలల కంటే తక్కువే వున్నందున వారి పేర్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునేందుకు అవకాశం లేదు.ఇక మిగిలింది వన్నియ పెరుమాళ్, మహేషకుమార్ అగర్వాల్, జి.వెంకట్రామన్, వినీత్ దేవాంగ్డే తదితరులు. దీంతో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్నదానిపై అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది. నిజానికి అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీసశాఖకు తాజాగా సవాళ్లు వచ్చిపడుతున్న నేపథ్యంలో పోలీసశాఖను గాడినపెట్టే అధికారికే పగ్గాలు అప్పజెప్పాలని ప్రభుత్వం భావిస్తోంది

# ముంబయి ట్రైన్ బ్లాస్ట్ కేసులో కీలక పరిణామం

## బాంబే హైకోర్టు ఆదేశాలను 'సుప్రీం'లో చేసిన ప్రభుత్వం



**ముంబయి :** 2006 నాటి ముంబయి రైలు పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం కేసును జులై 24న విచారించనున్నది. సబర్బన్ ట్రైన్స్ బ్లాస్ట్ కేసులో 12 మంది నిందితులను హైకోర్టు సోమవారం నిర్దోషులుగా ప్రకటించింది. అయితే, ఈ నిర్ణయంపై ప్రభుత్వం సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్‌వీ అంజరియాతో కూడిన ధర్మాసనం ఈ కేసును గురువారానికి వాయిదా వేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. అత్యవసరంగా పిటిషన్‌ను విచారించాలని విజ్ఞప్తి చేశారు.అయితే, బాంబే హైకోర్టు సోమవారం 12 మంది నిందితులను దోషులుగా ప్రకటించింది. కేసును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైందని కోర్టు పేర్కొంది. జులై 11, 2006న ముంబయి వెస్ట్రన్ లైన్‌లోని పలు ప్రదేశాల్లో రైలులో పేలుళ్లు జరగ్గా 180 మందికిపైగా మరణించారు. ఈ కేసులో నిందితుల్లో ఐదుగురికి మరణశిక్ష, ఏడుగురికి జీవిత ఖైదును విధిస్తూ దిగువ కోర్టు తీర్పును వెలువరించింది. అయితే, నిందితులు కోర్టు నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేశారు. అదే సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం సైతం నిందితుల పిటిషన్‌ను సవాల్‌చేసింది. 2015 నుంచి పిటిషన్లపై విచారణ పెండింగ్‌లో ఉన్నది. పలుసార్లు కోర్టు దృష్టికి తీసుకురాగా.. 2024 జులైలో రోజువారి విచారణ కోసం హైకోర్టు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేసింది.ఈ క్రమంలోనే విచారణ జరుపుతూ వచ్చిన కోర్టు సోమవారం అందరినీ దోషులుగా ప్రకటించింది. నిందితులను దోషులుగా ప్రకటించడంలో ట్రయల్‌కోర్టు లోపభూయిష్టంగా వ్యవహరి ంచిందని, అభియోగాలను రుజువు చేయడంలో ప్రాసిక్యూష న్‌విఫలమైందని న్యాయస్థానం పేర్కొంది. 2006 జులై 11న ముంబయి సబర్బన్‌రైళ్లలో వరుసగా బాంబు పేలుళ్లు సంభవి ంచాయి. ఈ ఘటనలో 189 మంది చెందారు. ఈ మారణ హోమంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సాయంత్రం 6.24 గంటల నుంచి దాదాపు 11 నిమిషాల పాటు ఏడుచోట్ల పేలుళ్లు జరిగాయి. ఆర్డీఎక్స్, అమ్మోనియం నైట్రేట్‌లను ప్రెషర్ కుక్కర్లలో ప్యాక్ చేసి తీసుకెళ్లినట్లు అధికారుల దర్యాప్తుల తేలింది. నిందితులు నిషేధిత సంస్థ స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా సభ్యులుగా మహారాష్ట్ర ఏటీఎస్ పేర్కొంది. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా లోని పాకిస్తాన్ సభ్యులతో కుట్ర పన్నినట్లుగా పేర్కొంది

# కన్వర్ యాత్ర మార్గాల్లోని హోటళ్లు లైసెన్సులు డిస్‌ప్లే చేయాలి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** ఉత్తరాది రాష్ట్రాల్లో కన్వర్ యాత్ర జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో దాఖలైన ఓ పిటీషన్‌పై స్పందిస్తూ.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. క్యూఆర్ కోడ్‌ను హోటళ్ల వద్ద పెట్టాలని యూపీ సర్కార్ ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అయితే కన్వర్ యాత్ర మార్గంలో ఉన్న హోటళ్లు అన్నీ తమ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు డిస్‌ప్లే చేయాలని ఆదేశించింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, ఎన్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఇవాళ వాదనలు విన్నది. హోటళ్ల పేర్లను డిస్‌ప్లే చేయడం కానీ, దాబా ఓనర్ కానీ, క్యూఆర్ కోడ్ అంశాల్లోకి కానీ వెళ్లడం లేదని కోర్టు చెప్పింది.కన్వర్ యాత్ర నేటితో ముగియనున్నదని, ఇవాళ చివరి రోజు అని, ఈ దశలో హోటళ్ల కేవలం తమ లైసెన్సులు డిస్‌ప్లే చేయాలని ఆదేశిస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. హోటళ్లలో ఎటువంటి పదార్థాలను వాడుతున్నారు,గతంలో ఆ హోటల్‌లో మాంసారం వడ్డించారా అని తెలుసుకునే హక్కు కస్టమర్లకు ఉన్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. యాత్ర ఇవాళే ఆఖరి కాబట్టి క్యూఆర్ కోడ్ అంశం లోతుల్లోకి వెళ్లడం లేదని కోర్టు చెప్పింది.

# అమెరికా నుంచి భారత్‌కు చేరుకున్న అపాచీ అటాక్ హెలికాప్టర్లు




**అమెరికా :**అమెరికా నుంచి అత్యాధునిక అపాచీ ఏహెచ్-64ఈ అటాక్ హెలికాప్టర్లు -భారత్‌కు చేరుకున్నాయి. భారత వాయుసేనకు చెందిన హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అయ్యాయి. ఈ హెలికాప్టర్‌ల కోసం భారత్ ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న విషయం తెలిసిందే. అనివార్య కారణాలవల్ల వాటి డెలివరీ ఆలస్యమైంది. ఆ హెలికాప్టర్‌లను శత్రుసేనలపై దాడులకు, గూఢచర్యానికి రెండు విధాలుగా వినియోగిస్తారు. ఈ హెలికాప్టర్లను పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించనున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ ఆర్మీ రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో తొలి అపాచీ స్క్వాడ్రన్‌ను నెలకొల్పిన 15 నెలల తర్వాత ఈ హెలికాప్టర్‌లు భారత్‌కు చేరుకున్నాయి.కాగా, ఇప్పటికే 2015లో అమెరికా ప్రభుత్వంతో, బోయింగ్‌తో కుదిరిన ఒప్పందం మేరకు భారత వాయుసేన అమెరికా నుంచి 22 అపాచీ హెలికాప్టర్‌లను కొనుగోలు చేసింది. 2020 జూలైలో అమెరికా వాటిని భారత్‌కు డెలివరీ చేసింది. అదే ఏడాది చివరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ వచ్చినప్పుడు మరో 6 అపాచీ హెలికాప్టర్‌ల కొనుగోలుకు సంబంధించి ఒప్పందం కుదిరింది. ఆ 6 హెలికాప్టర్ లకుగాను ఒప్పందంలో భాగంగా తొలి విడత మూడు హెలికాప్టర్‌లు 2024 మే, జూన్ నెలల్లో భారత్‌కు రావాల్సి ఉంది. అయితే, సప్లయ్ చైన్‌లో అంతరాయాలు, అంతర్జాతీయంగా జియోపొ లిటికల్ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఈ అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు చేరుకోవడంలో ఆలస్యం జరిగింది.

# శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజ ంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా... అనుమా నాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి



రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది.ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది.

# ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ

**● అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా ● లోతైన కారణాలు ఉంటాయని జైరామ్ రమేశ్ అనుమానం**

**న్యూఢిల్లీ,జూలై22:** ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖడ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా



వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖడ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు.ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

# రేడియో శ్రోతలకు గుర్తుండిపోయే చిత్తరంజన్



**విజయవాడ,జూలై22:** తన సలలిత రాగ సుధారసంతో ఓ తరాన్ని మైమరిపించిన స్వరనిధి డా. మహాభాష్యం చిత్తరంజన్. ఆయన మరణించి రెండేళ్లు అవుతోంది. అయితే పాతతరం వారికి ముఖ్యంగా రేడియో విన్న వారికి చిత్తరంజన్ చిరపరిచితుడు. ఓ రకంగా రేడియోకు ప్రాహుఖ్యం తగ్గడంతో పాటు అలాంటి వారంతా వెళ్లిపోడం వెలితిగా అనిపించింది. రేడియో వింటూ అదే మహదానందంగా మురిసి పోయిన నిన్నటి తరానికి - సరళమైన, మధురమైన లలిత సంగీతపు రుచి చూపించిన స్వరమాంత్రికుడు చిత్తరంజన్. చిత్తరంజన్ రెండేళ్ల క్రితం జూలై 21న పరపదించారు. కూర్చోలేని పరిస్థితిలో కూడా ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎనిమిదేళ్ల ప్రాయంనుంచే అప్పటి నిజాం ఆధీనంలోని దక్కన్ రేడియోలో పాడటంనుంచి, బాలమురళీకృష్ణగారి శిష్యరికంలో ఆయనతో కచేరీల్లో పాల్గొన్న రోజుల్నుంచి, రేడియోలో చేరి తేటతేట తెలుగు పదాల సుమధుర లలిత సంగీత బాణీలతో ఆబాలగోపాలాన్ని మైమర పించిన రోజులనుండి, ఎందరెందరికో గాయనీగాయకులుగా మరోజన్మ ఇచ్చిన మహానుభావుడాయన. సంగీత కుటుంబంలో జన్మించి, లలిత సంగీతాన్నే ఊపిరిగా చేసుకొని ఇక తన గాత్ర మాధుర్యాన్ని అందించారు. నేటి విపరీత పోకడల సంగీతపు హోరులో వారి పంచిన స్వర రుచి ఎంతకమ్మనో ఈ తరానికి తెలియకపోవచ్చు. కాని ఆయన ఎన్నో ఆపాత మధురమైన బాణీలు రేడియో రోజులనాటి తరానికి సాక్షులమైన వారి చెవులలో ఇప్పటికీ గింగురుమంటాయి. చిత్తరంజన్ అంటేనే తెలుగు రేడియో అన్నంతగా ఆయన మైమరపించారు. ఓ రకంగా చెప్పాలంటే ఆధునిక సోషల్ మీడియా, టీవీలు అగ్రభాగాన ఉన్నా.. ఆనాటి రేడియో కార్యక్రమాలే ఎంతో మిన్న అన్నట్లుగా ఉండేవి. అలా అవి ప్రజాదరణ పొందడానికి చిత్తరంజన్ లాంటి వారు ఎందరో కృషి చేశారు.

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరని చర్చ

**● రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌పై దృష్టి**

**● బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలసివచ్చే ఛాన్స్**

**న్యూఢిల్లీ,జూలై22:** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియ న ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీ యాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్



ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

# ప్రాక్టీస్ ప్రాక్టీస్ నెట్స్‌లో చెమటోడ్చిన భారత క్రికెటర్లు

**నితీశ్ స్థానంలో అన్షుల్ రాక**
**నాలుగో టెస్టులో బుమ్రా ఆడుతాడు: సిరాజ్**

**మాంచెస్టర్:** అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. లార్డ్స్ టెస్టులో పోరాడి ఓడిన టీమ్ ఇండియా ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 1-2తో వెనుకంజలో ఉన్నది. సిరీస్‌లో నిలువాలంటే తప్పక గెలువాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్న భారత్‌ను గాయాలు వేధిస్తున్నాయి. బుధవారం నుంచి మొదలయ్యే నాలుగో టెస్టుకు ముందు జట్టుకు ప్లేయర్ల గాయాలు ప్రతిబంధకంగా మారాయి. ఆకాశ్‌దీప్, అర్ష్‌దీప్‌సింగ్ గాయాలతో నాలుగో టెస్టుకు దూరం కాగా, యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి మోకాలి గాయంతో ఏకంగా సిరీస్‌కే దూరమయ్యాడు. మరోవైపు లార్డ్స్ టెస్టులో గాయపడ్డ వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై స్పష్టత రావాల్సి ఉండగా, నితీశ్ స్థానంలో అన్షుల్ కాంబోజ్ సోమవారం జట్టుతో చేరాడు. గత కొన్ని రోజుల నుంచి వర్షంతో తడిసిముద్దవుతున్న మాంచెస్టర్‌లో కొద్దిగా గెరువు ఇవ్వడంతో ప్లేయర్లు ప్రాక్టీస్‌లో మునిగి తేలారు. ఫీల్డింగ్ ప్రాక్టీస్ డ్రిల్స్‌తో పాటు నెట్స్‌లో చాలా సేపు చెమటోడ్చారు. స్టార్ పేసర్ బుమ్రా నాలుగో టెస్టులో బరిలోకి దిగుతాడంటూ మీడియా భేటీలో మహమ్మద్ సిరాజ్ ప్రకటించగా, గాయాలతో పలువురు ప్లేయర్లు దూరం కావడంతో తుది జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొన్నది. బుమ్రా ఆడేది పక్కా అని పేర్కొన్న సిరాజ్ బెస్ట్ కాంబినేషన్‌తో ఇంగ్లండ్‌ను ఎదుర్కొంటామని తెలిపాడు. రిషభ్ పంత్ ఫిట్ లార్డ్స్ టెస్టులో గాయపడ్డ వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఫిట్‌గా కనిపించాడు. సోమవారం ఫీల్డింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పంత్ చురుకుగా పాల్గొన్నాడు. స్లిప్స్ ప్రాక్టీస్‌లో భాగంగా పంత్‌తో పాటు కెప్టెన్ గిల్, రాహుల్ క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశారు. మూడో టెస్టులో బుమ్రా బంతిని అందుకునే క్రమంలో ఎడమచేతి చూపుడు వేలుకు తీవ్ర గాయమైంది. అదే నొప్పిని భరిస్తూ పంత్ బ్యాటింగ్‌కు రాగా, అతని స్థానంలో



జురెల్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. అయితే సిరీస్‌లో కీలకమైన నాలుగో టెస్టులో పంత్ అనుభవం కీలకం కానుంది. గాయం నుంచి ఒకింత తేరుకున్న ఈ డాషింగ్ క్రికెటర్ బ్యాటింగ్ ప్రాక్టీస్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా కనిపించాడు. పేసర్లతో పాటు స్పిన్నర్లను తనదైన శైలిలో ఎదుర్కొన్నాడు. దీనికి కొనసాగింపుగా వికెట్‌కీపింగ్ సెషన్‌లోనూ పంత్ గాయం ఆనవాళ్లు పెద్దగా కనిపించలేదు. మొత్తంగా 89 ఏండ్లుగా ఊరిస్తున్న మాంచెస్టర్‌లో విజయం కోసం భారత్ పట్టుదలతో కనిపిస్తున్నది. ఓవైపు గాయాలు వేధిస్తున్నా..ఇంగ్లండ్‌కు గట్టిపోటీనివాలన్న పట్టుదలతో ఉన్నది. తుది జట్టు కూర్పుపై మంగళవారం టీమ్ మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశముంది. నితీశ్ ఔట్, అన్షుల్ ఇన్ 15జిమ్ సెషన్‌లో మోకాలి గాయానికి గురైన ఆల్‌రౌండర్ నితీశ్.. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం కాగా, ఇటీవల ఇంగ్లండ్ లయన్స్‌తో ముగిసిన అనధికారిక టెస్టు మ్యాచ్‌ల్లో ఆకట్టుకున్న అన్షుల్ తాజాగా జట్టుతో చేరాడు. సోమవారం ప్రాక్టీస్ సెషన్‌లో జట్టు సభ్యులతో చేరిన ఈ 24 ఏండ్ల హర్యానా యువ పేసర్.. చీఫ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ సమక్షంలో 45 నిమిషాల పాటు ప్రాక్టీస్‌లో పాల్గొన్నాడు. సహచర బౌలర్లు బుమ్రా, సిరాజ్ సలహాలు, సూచనలతో అన్షుల్ తన బౌలింగ్‌కు మరింత పదును పెట్టుకున్నాడు. అన్షుల్ బౌలింగ్ శైలిని గౌతీతో పాటు, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ దగ్గర నుంచి పరిశీలించారు. సిరీస్‌కు ముందు సన్నాహక మ్యాచ్‌ల్లో ఆడిన అన్షుల్ ఐదు వికెట్లతో ఆకట్టుకున్నాడు. స్వింగ్ బౌలింగ్‌కు తోడు లోయార్డర్‌లో పరుగులు సాధించడంలో అన్షుల్ కీలకం కానున్నాడు. గాయపడ్డ నితీశ్ స్థానంలో మాంచెస్టర్ టెస్టులో అన్షుల్ అరంగేట్రం దాదాపు ఖాయం కాగా, ఆకాశ్ ఫిట్‌నెస్‌పై సందిగ్ధత నెలకొన్నది. గజ్జల్లో గాయంతో బాధపడుతున్న ఆకాశ్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రయత్నిస్తున్నాడు. మోర్కెల్, ఫిజియో..నెట్స్‌లో అతడి బౌలింగ్ శైలిని పరిశీలించారు. పూర్తి ఫిట్‌నెస్ అందుకోలేకపోతే ఆకాశ్‌దీప్ స్థానాన్ని మరొకరితో భర్తీ చేయనున్నారు.

## నాలుగో టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు బలమైన రీ-ఎంట్రీ

# ఇండియాకు కష్టమేనా

భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌లసిరీస్ గురించి కీలక అప్?డేట్ వచ్చేసింది. నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జులై 23 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తమ జట్టులో ఒక మార్పును ప్రకటించింది. గాయం కారణంగా షోయబ్ బషీర్ ఈ సిరీస్‌కు దూరమవడంతో, హాంప్‌షైర్ స్పిన్నర్ లియామ్ డాసన్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు .ఎనిమిదేళ్ల గ్యాప్‌తో సంచలన లియామ్ డాసన్ చివరిసారిగా 2017 జులైలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. ఇప్పుడు, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత, అతను మళ్లీ టెస్ట్ జట్టులో అడుగుపెడుతున్నాడు. ఇంగ్లండ్ ఆటగాళ్లలో టెస్ట్ మ్యాచ్‌ల మధ్య అత్యధిక గ్యాప్ ఉన్న ఆటగాళ్ల జాబితాలో డాసన్ నాలుగో స్థానంలో నిలిచాడు. అతని ముందు గారెత్ బ్యాటీ (11 సంవత్సరాలు, 137 రోజులు), మార్టిన్ బిక్‌నెల్ (10 సంవత్సరాలు, 12 రోజులు), డెరెక్ షాకిల్‌టన్ (11 సంవత్సరాలు, 225 రోజులు) ఉన్నారు. ఈ రీఎంట్రీ డాసన్‌కు ఒక అద్భుత అవకాశమని చెప్పవచ్చు. అతను తన స్పిన్ బౌలింగ్‌తో జట్టుకు బలం చేకూర్చేందుకు సిద్ధంగా ఉన్నాడు.సిరీస్‌కు దూరంయువ స్పిన్నర్ షోయబ్ బషీర్ మూడో టెస్ట్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. లార్డ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో, రవీంద్ర జడేజా బ్యాటింగ్‌లో ఒక ఫోర్స్‌ఫుల్ డ్రైవ్‌ను బషీర్ ఎడమ చేతితో (నాన్-బౌలింగ్ హ్యాండ్) అడ్డుకునే ప్రయత్నంలో గాయపడ్డాడు.



ఆ తర్వాత, అతను రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసినప్పటికీ, బౌలింగ్‌లో కూడా మహ్మద్ సిరాజ్ వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయినప్పటికీ, గాయం తీవ్రత కారణంగా అతను మిగిలిన సిరీస్‌కు దూరమయ్యాడు .ఇంగ్లండ్ బౌలింగ్ లైనప్‌ఈ మ్యాచ్‌లో ఇంగ్లం డ్ బౌలింగ్ లైనప్‌లో జోఫ్రా ఆర్చర్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్, కెప్టెన్ బెన్ స్టోక్స్ ఉన్నారు. గస్ అట్కిన్సన్‌కు ఈ మ్యాచ్‌లో చోటు దక్కలేదు. డాసన్ స్పిన్ బౌలింగ్‌తో భారత బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.ప్రస్తుత సిరీస్ పరిస్థితిప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. మూడో టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించిన ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, భారత్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది. ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ రెండు జట్లకూ కీలకం కానుంది. ఇంగ్లండ్ ప్లేయింగ్ జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), లియామ్ డాసన్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్

# నాలుగో టెస్టుకు ఆకాశ్ దూరం సిరాజ్‌తో కొత్త బంతిని పంచుకునేది ఎవరు

అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో కీలక మ్యాచ్‌కు ముందే భారత జట్టుకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఒక్కొక్కరుగా గాయాల బారిన పడుతున్నారు. అనుకున్నట్టుగానే సిరీస్ విజేతను నిర్ణయించే ఓల్డ్ ట్రఫోర్డ్ టెస్టుకు పేసర్ ఆకాశ్ దీప్దూరమయ్యాడు. గజ్జల్లో గాయంతో ఇబ్బంది పడుతున్న ఆకాశ్ నాలుగో టెస్టుకు అందుబాటులో ఉండడని మేనేజ్‌మెంట్ తెలిపింది. దాంతో సిరాజ్ తో కలిసి కొత్త బంతిని పంచుకునేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించాలనుకున్న భారత జట్టు లార్డ్స్‌లో అనూహ్య ఓటమితో సిరీస్‌లో వెనకబడింది. ఈ మ్యాచ్ పోయినా ఓల్ట్ ట్రఫోర్డ్‌లో పంజా విసిరి సిరీస్ సమం చేయాలనుకున్న గిల్ సేనకు జట్టు కూంప్ప సమస్య తలెత్తింది. ఎవరిని ఆడించాలి? పేస్ దళంలో ఎవరికి చోటివ్వాలి? అనేది సవాల్‌గా మారింది. బర్మింగ్‌హమ్‌లో సంచలన స్పెల్(9 వికెట్ల)తో ఇంగ్లండ్ నడ్డివిరిచిన ఆకాశ్ గాయంతో ఆ మ్యాచ్‌లో బౌలింగ్ చేయలేదు. అతడి స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్‌ను ఆడిద్దామనుకుంటే అతడూ నెట్స్‌లో గాయ పడ్డాడు.



# గోల్డ్ టు బిట్‌కాయిన్

దేశంలో శ్రీమంతులు సంపద సృష్టిలో రూటు మార్చారు. ఇన్నాళ్లూ బంగారం నిల్వలను పెంచుతూపోయినవారంతా.. ఇప్పుడు వాటిని తగ్గించి బిట్‌కాయిన్లపై దృష్టిసారిస్తున్నారు మరి. ప్రధానంగా అపర కుబేరులు (హై నెట్‌వర్త్ ఇండివీడ్యువల్స్ లేదా హెచ్‌ఎన్‌ఐ) క్రిప్టో వంటి బిట్‌కాయిన్లలో తమ పెట్టుబడులను 2 నుంచి 5 శాతం పెంచేశారు. ముఖ్యంగా కుటుంబ సంపద నిర్వహణలో తర్వాతి తరం వారసులు సంప్రదాయ గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ల కంటే డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కే పెద్దపీట వేస్తున్నారని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు.ఇదీ సంగతి..అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన దగ్గర్నుంచి మార్కెట్‌లో పెట్టుబడుల స్వరూపమే మారిపోయిందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే బిట్‌కాయిన్స్, ఎంథిరన్, సొలానా వంటి డిజిటల్ అసెట్స్‌కు మరింత ఆదరణ పెరిగింది. అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన ఈ ట్రెండ్‌ను భారతీయ సంపన్న వర్గాలూ అనుసరిస్తున్నాయి. ఇందులో భాగంగానే తమ పెట్టుబడుల్లో కొంతమేర క్రిప్టోకరెన్సీలకూ కేటాయిస్తున్నారు. బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లను కొన్ని గ్లోబల్ కంపెనీలు తీసుకురావడంతో వీటిని ప్రధాన పెట్టుబడుల్లో ఒకటిగా ఇన్వెస్టర్లు చూడటం మొదలుపెట్టారు. రిస్క్ ఉన్నా..క్రిప్టోకరెన్సీల్లో పెట్టుబడులు అత్యంత ఒడిదొడుకులతోకూడి ఉంటాయన్న అభిప్రాయాలున్నాయి. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సైతం వీటికి అధికారికంగా మద్దతునివ్వలేకపోతున్నది. అయితే ఇటీవలికాలంలో పసిడి ధరలు క్రమేణా పెరుగుతూపోతున్నా.. అప్ అండ్ డౌన్స్ కూడా సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి.బిట్‌కాయిన్



ఈటీఎఫ్‌లను కొన్ని గ్లోబల్ కంపెనీలు కానీ గోల్డ్ రేట్లతో పోల్చితే బిట్‌కాయిన్ల విలువ గణనీయంగా పెరుగుతున్నది. ఫలితంగా ఆధునిక ఇన్వెస్టర్ల చూపు సహజంగానే వీటిపై పడుతున్నదని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. ఇక భారత్‌లో క్రిప్టో లాభాలపై 30 శాతం పన్ను పడుతున్నది. అలాగే 1 శాతం టీడీఎస్ కూడా వర్తిస్తున్నది. దీంతో గరిష్ఠ లాభాలను ఈ పన్నులే తినేస్తున్నట్టవుతున్నది. ఇది కొంతమేర మదుపరులను క్రిప్టో పెట్టుబడులకు వెళ్లకుండా కళ్లెం వేస్తున్నదని చెప్పవచ్చు. ప్రస్తుతం బిట్‌కాయిన్ విలువ కోటి రూపాయల పైనే పలుకుతున్నది.స్వల్పంగా పెరిగిన బంగారం ధరదేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి ధర రూ.250 పెరిగి రూ.99,020గా ఉన్నట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. కాగా, హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం ధర రూ.110 పెరిగి రూ.1,00,150గా, 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.100 పుంజుకొని రూ.91,800గా ఉన్నాయి. ఇక వెండి కిలో ధర ఢిల్లీలో రూ.500 అందుకుని రూ.1,11,000గా ఉన్నది. ఇదిలావుంటే అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 15.16 డాలర్లు పెరిగి 3,365.56 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్ పాలసీ, ఆ దేశ కరెన్సీ డాలర్ వాల్యూ.. గోల్డ్ ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి.

# రోజుకు రూ.100 నెలకు రూ.3 వేలు ఏ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ మంచిది

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి అత్యంత ప్రజాదరణ పొందిన ఎంపికలలో ఒకటిగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ఉద్భవించాయి. పెట్టుబడిదారులకు సంపద సృష్టికి క్రమశిక్షణా, సరళమైన విధానాన్ని అందిస్తున్నాయి. లో నెలకు రూ.100తో మీ పెట్టుబడిని ప్రారంభించవచ్చు. ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టలేని వారికి దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకోవడానికిలు మంచి ఎంపిక. అయితే రోజువారీగా ఒక చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలా? లేదా నెలవారీ ప్లాన్‌ను ఎంచుకోవాలా? అనేది చాలా మందికి ఉండే డౌట్.ఉదాహరణకు రోజుకు రూ.100 నుండి ప్రతి నెలా రూ.3 వేల పెట్టుబడిని ఎంచుకోవడం గందరగోళంగా ఉండవచ్చు. నెలకు రూ.3 వేలు అయినా, రోజుకు రూ.100 అయినా నెలకు రూ.3 వేలే అవుతాయి కదా.. రెండు ఒక్కటేగా అనుకుంటే మీరు పొరపాటు పడినట్లే. అలా అనుకొని రాంగ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను తీసుకుంటే తీవ్రంగా నష్టపోతారు కూడా. మరి రోజుకు రూ.100, లేదా నెలకు రూ.3 వేలు ఏది మంచిప్లాన్ అనేది ఇప్పుడు చూద్దాం..మార్కెట్లు తెరిచినప్పుడు మీరు ప్రతిరోజూ రూ.100 పెట్టుబడి పెట్టవచ్చు. సాధారణంగా నెలకు 20-22 పని దినాలు ఉంటాయి. అంటే నెలకు దాదాపు రూ.2,200. ఇక ప్రతి నెలా ఒక నిర్ణీత తేదీన రూ.3,000 పెట్టుబడి పెట్టడం. ప్రాథమిక వ్యత్యాసం కొనుగోలు తేదీ నాటికి మ్యూచువల్ ఫండ్ యూనిట్ల ప్రస్తుత నికర ఆస్తి విలువ ఆధారంగా ఉండవచ్చు. ఇది ఆధారంగా మీరు ఒక నెలలో



కొనుగోలు చేయగల మొత్తం మ్యూచువల్ ఫండ్ యూనిట్ల ఆధారంగా రాబడిని ప్రభావితం చేయవచ్చు.రోజుకు రూ.100 నెలకు రూ.3,000 పెట్టుబడి20 సంవత్సరాల పాటు లో రూ.100 మొత్తాన్ని పెట్టుబడి పెడితే.. రు ప్రతి ట్రేడింగ్ రోజున రోజుకు రూ.100 చొప్పున పెట్టుబడి పెడతారని అనుకుందాం, అంటే నెలకు రూ.2,200. 20 సంవత్సరాల పాటు సగటున 12 శాతం వార్షిక రాబడితో ద్వారా పెట్టుబడి పెడతారు.మొత్తం పెట్టుబడి: రూ.5.28 లక్షలురాబడి (అంచనా): రూ.14.95 లక్షలుమొత్తం కార్పస్: సుమారు రూ.20.23 లక్షలు అదే వడ్డీ రేటు, అదే కాల పరిమితితో నెలకు రూ.3,000 పెట్టుబడి పెడితే, మీ డబ్బు ఎలా పెరుగుతుందో చూద్దాం..మొత్తం పెట్టుబడి: రూ.7.2 లక్షలు రాబడి (అంచనా): రూ.20.39 లక్షలుమొత్తం కార్పస్: రూ.27.59 లక్షలు.రెండు పెట్టుబడులను పోల్చి చూస్తే నెలకు రూ.3,000 తో మీరు రూ.1.92 లక్షలు ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చని తెలుస్తుంది. దీని వలన రోజుకు రూ.100 పెట్టుబడి పెట్టడంతో పోలిస్తే రూ.5 .44 లక్షల అదనపు రాబడి లభిస్తుంది. అయితే - పథకాన్ని ఎంచుకునే ముందు మీ ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు లక్ష్యాలను అంచనా వేయడం మంచిది.

# సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లురుసగా రెండో రోజు మంగళవారం లాభాలతో ప్రారంభవంయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు వచ్చినప్పటికీ.. ఇవాళ దేశీయ సూచీలు సానుకూల దిశగా కదలాడుతున్నాయి. ఏప్రిల్-జూన్త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రభావం మార్కెట్లపై కనిపిస్తోంది.ఉదయం ప్రారంభ సమయంలో సెన్సెక్స్ 162పాయింట్లు పెరిగి 82,362 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ కూడా 25పాయింట్ల లాభంతో 25,115 వద్ద కొనసాగుతోంది. ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్ కంపెనీ



షేర్లు లాభాల్లో ఉన్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.25 గా ఉంది. మరోవైపు శ్రీరామ్ ఫైనాన్స్, కొటక్ మహీంద్రా, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసిన నేపథ్యంలో.. ఆసియా మార్కెట్లు కూడా ఈరోజు అదే దిశగా కదులుతున్నాయి.

# మైక్రోసాఫ్ట్ సర్వర్‌లపై సైబర్ దాడి

న్యూ ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల కేసులు నిరంతరం వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల ఒక పెద్ద సైబర్‌స్పైయింగ్ ఆపరేషన్ బయటపడింది. ఇందులో మైక్రోసాఫ్ట్ షేర్‌పాయింట్ సర్వర్‌లను టార్గెట్ గా చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు దాదాపు 100కు పైగా వివిధ సంస్థలు ప్రభావితమయ్యాయి. ఈ సైబర్ దాడి ఎంత ప్రమాదకరమైందంటే, గత కొన్ని రోజులుగా మైక్రోసాఫ్ట్ ఒక హెచ్చరికను జారీ చేయాల్సి వచ్చింది. తమ షేర్‌పాయింట్ సర్వర్‌లపై యాక్టివ్ దాడులు జరుగుతున్నాయని, వినియోగదారులు వెంటనే సేఫ్టీ అప్ డేట్స్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని అందులో పేర్కొంది.ఈ



దాడి మైక్రోసాఫ్ట్ షేర్‌పాయింట్ అనే సర్వర్ సాఫ్ట్‌వేర్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగింది. ఈ సర్వర్‌ను ప్రభుత్వాలు, పెద్ద కంపెనీలు తమ డాక్యుమెంట్లను పంచుకోవడానికి ఉపయోగిస్తాయి. ఈ దాడిని జీరో-డే ఎక్స్‌ప్లోయిట్ అని పిలు స్తున్నారు. అంటే, మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లలోని ఒక లోపాన్ని హ్యాకర్లు తమకు అనుకూలంగా వాడుకుని సర్వర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. ఈ లోపం గురించి మైక్రోసాఫ్ట్‌కు ముందుగా తెలియదు, అందుకే దీనిని జీరో-డే అని అంటారునెదర్లాండ్స్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ ఐ సెక్యూరిటీ ఈ దాడిని మొదటగా వెల్లడించింది. వారి ప్రధాన హ్యాకర్ వైషా బెర్నార్డ్, తాను ఇంటర్నెట్‌ను స్కాన్ చేసినప్పుడు దాదాపు 100 బాధిత సంస్థలను కనుగొన్నానని చెప్పారు.

# పవన్,ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపిస్తూ

# క్రిష్ ట్వీట్ చిత్రానికి ఊపిరి ఇచ్చింది ఆయనే



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ జంటగా ఏఎం రత్నం సమర్పణలో రూపొందిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు' . అనేక వాయిదాల తర్వాత ఈ మూవీ ఎట్టకేలకి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. గత ఐదేళ్లుగా వివిధ కారణాల వల్ల వాయిదాల పర్వం ఎదుర్కొన్న ఈ సినిమా జులై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ముందు హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌తో పాటు, శిల్పకళావేదికలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈవెంట్‌లో మాట్లాడిన పవన్ కళ్యాణ్, డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ స్క్రిప్ట్ వినగానే ఇది సాధారణ కథ కాదని అర్థమైంది. కృష్ణా తీరంలో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తానుల దగ్గరికి ఎలా వచ్చింది.. ఆ తర్వాత దాని ప్రయాణం ఎలా సాగింది అన్న నేపథ్యంలో జరిగే కథ ఇది. క్రిష్ జాగర్లమూడి మంచి కాన్సెప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి' అంటూ పవన్ పలుమార్లు చెప్పుకొచ్చారు. ఐదు సంవత్సరాల ప్రయాణం మధ్యలో క్రిష్ తప్పుకున్నా ఆయనపై పవన్ కళ్యాణ్ ఎలాంటి విమర్శలూ చేయలేదు. ఇక ఈ సినిమాపై ఇన్నాళ్లు ఎలాంటి కామెంట్ చేయని క్రిష్ తాజాగా స్పందించారు. వీరమల్లు విడుదల సందర్భంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కూడా ఒక భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. "వీరమల్లు నిశ్శబ్దంగా కాదు సంకల్పంతో ప్రపంచంలోకి అడుగుపెడుతోంది. ప్రతి ఫ్రేమ్ వెనక చరిత్ర ఉంది, అంకితభావం ఉంది," అంటూ తన అనుభవాన్ని పంచుకున్నారు. పవన్ కళ్యాణ్ గారు సాధారణ వ్యక్తి కాదు. కెమెరాలలో పట్టలేని అగ్ని ఆయనలో ఉంది. ఆ అగ్ని ఈ సినిమాకు ప్రాణం ఇచ్చింది. ఏఎం రత్నం గారు భారతీయ సినిమాకి ఓ ఆర్కిటెక్ట్ లాంటి వారు. ఈ స్థాయికి సినిమా రావడానికి వీరిద్దరి పాత్ర ఎంతో గొప్పది," అంటూ కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగతంగా ఈ సినిమా నాకు ప్రత్యేకం అని క్రిష్ అన్నాడు. 'హరిహర వీరమల్లు' రిలీజ్ సందర్భంగా ఇద్దరు లెజెండ్స్ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్లకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అంటూ క్రిష్ జాగర్లమూడి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. హరిహర వీరమల్లు ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో క్రిష్ మధ్యలోనే ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. అనంతరం ఆయన అనుష్కతో 'ఘాటి' అనే కొత్త సినిమాకు శ్రీకారం చుట్టారు. దీంతో ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించి సినిమాను పూర్తి చేశారు.


# అన్నం పెట్టిన పరిశ్రమకు అండగా ఉంటా



నిర్మాతలు కనుమరుగవుతున్న ఈ సమయంలో ఒక బలమైన చిత్రం నిర్మించి, ఒడుదొడుకులు తట్టుకొని నిలబడిన నిర్మాతకు అండగా ఉండాలనే ఉద్దేశంతో.. నా బిజీ షెడ్యూల్‌ని వదిలేసి, ప్రత్యర్థులు నన్ను విమర్శిస్తున్నా ఇక్కడికి వచ్చాను. ఎందుకంటే సినీ పరిశ్రమ నాకు అన్నం పెట్టింది. అలాంటి పరిశ్రమకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను' అని అన్నారు పవన్‌కల్యాణ్. ఆయన కథానాయకుడిగా నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా ఈ నెల 24న విడుదలవుతోంది. హైదరాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో చిత్రబృందం పాల్గొంది. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ 'ఒక సినిమా చేయడమంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. అది ఆర్థికంగా కావచ్చు, సృజనాత్మకంగా కావచ్చు. ప్రాంతీయ స్థాయి సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఏ.ఎమ్ .రత్నం. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా రత్నం పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ప్రతిపాదించాను. ఆయన నా నిర్మాత అని కాదు.. ఇలాంటి వ్యక్తి ఉంటే సినీ పరిశ్రమ బాగుంటుందని ప్రతిపాదించాను. సినిమా అంటే నాకు అపారమైన గౌరవం. రత్నం లాంటి నిర్మాత ఇబ్బంది పడకూడదని ఈ సినిమాని నా భుజాలపైకి తీసుకున్నాను. కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతిభ ఉంటే ఎవరైనా సినీ రంగంలో రాణించవచ్చు. 'భీమ్లానాయక్' విడుదలైనప్పుడు అందరి సినిమాల టిక్కెట్లు వందల్లో ఉంటే, నా సినిమాకు పదుల్లో ఉండేవి. నేనెప్పుడూ రికార్డుల కోసం ప్రయత్నించను. అసలు నేను యాక్టర్ అవ్వాలనే కోరుకోలేదు. ఒక సగటు మనిషిగా జీవించాలనే ఆలోచన తప్ప నాలో ఏం లేదు. ఒక సినిమా చేయాలంటే చాలా కష్టం. హిట్లు, ఫ్లాప్స్ కాకుండా నేను అభిమానులు చూపే ప్రేమనే నమ్మాను. నా బలం మీ అందరి అభిమానమే. కీరవాణి అద్భుతమైన సంగీతం ఇచ్చారు. మనోజ్ పరమహంస ఈ సినిమా కోసం ప్రాణం పెట్టారు. చిత్రీకరణకు వారానికి ఐదు రోజుల్లో రోజూ రెండు గంటలే కేటాయించినా, దానికి తగ్గట్లు వర్క్ చేసిన టీమ్ కృషి వెలకట్టలేనిది. చిత్ర ప్రమోషన్స్ కోసం నిధి అగర్వాల్ ఎంతో కష్టపడ్డారు. ఈ విషయంలో ఆమెను అభినందించాలి. ఈ సినిమా సబ్జెక్ట్ నాకు చాలా ఇష్టమైనది. ఇందులో నేను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ఉపయోగించిన క్లైమాక్స్‌లో 18 నిమిషాల ఫైట్ కంపోజ్ చేశా" అని అన్నారు. చిత్ర దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ '?17వ శతాబ్దం మొఘల్స్ నేపథ్యంలో ఉండే సినిమా ఇది. ఆ సమయంలో ఔరంగజేబుకి, వీరమల్లు అనే కల్పిత పాత్రకి మధ్య జరిగే యుద్ధం ఈ సినిమా' అని చెప్పారు. నిర్మాత ఏ.ఎమ్ రత్నం మాట్లాడుతూ "నేను ఇన్ని సినిమాలు నిర్మించినా, ఇది చాలా స్పెషల్. ఇందులో పవన్‌కల్యాణ్ విశ్వరూపం చూస్తారు. ఈ చిత్రాన్ని నిర్మించినందుకు గర్వంగా ఉంది" అని తెలిపారు. నిర్మాత దయాకర్ రావు మాట్లాడుతూ "అభిమానులకు ఈ సినిమా విందుభోజనంలా ఉండబోతోంది. మీరు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదం అందివ్వబోతున్నాం" అని చెప్పారు. నిధి అగర్వాల్ మాట్లాడుతూ "పవన్‌కల్యాణ్‌తో పనిచేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. ఇది నా కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు, కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ కండ్రే, నటులు బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, సంగీత దర్శకుడు కీరవాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇది కదా డెడికేషన్ అంటే తండ్రి చనిపోయిన

# రెండు రోజులకే షూటింగ్ స్పాట్‌కి



తన పని మీద గౌరవం, బాధ్యతతో పాటు నిబద్ధత కూడా ఉండే వ్యక్తి మాస్ మహారాజా రవితేజ. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా, తన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలడు. తాజాగా ఆయన చేసిన పనికి ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో మరణించారు. కుటుంబంలో విషాదం చోటు చేసుకున్నా, రెండు రోజుల విరామం తీసుకుని మూడో రోజే '76' సినిమా షూటింగ్‌కు హాజరయ్యారు రవితేజ. ఈ ఘటన చిత్రబృందాన్ని, అభిమానులను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది.నిర్మాతను దృష్టిలో పెట్టుకొని రవితేజ ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కీలక సన్నివేశాల షూటింగ్ హైదరాబాద్ పరిసరాల్లో జరుగుతోంది. కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రాన్ని సంక్రాంతి 2026 విడుదల లక్ష్యంగా పెట్టుకున్నారు. షెడ్యూల్ వాయిదా పడితే నిర్మాతకు భారీ నష్టం వస్తుందని అర్థం చేసుకున్న రవితేజ, తన బాధను పక్కనబెట్టి సెట్స్‌లో అడుగుపెట్టారు. రవితేజ నిర్ణయం సినీ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. "రాజగోపాల్ రాజు వృద్ధాప్యఇది నిజమైన డెడికేషన్ కి నిలువెత్తు ఉదాహరణ" అని దర్శకనిర్మాతలు ప్రశంసిస్తున్నారు. 76' చిత్రంలో రవితేజ నూతన, డిఫరెంట్ షేడ్స్ తో కనిపించనున్నాడు.ఈ సినిమా చివరి దశకు చేరుకుంది. అభిమానులకు ఇది మరో పక్కా మాస్ ఎంటర్‌టైనర్ కానుంది. కొన్నాళ్లుగా రవితేజ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులని పలకరిస్తున్నా కూడా ఆ చిత్రాలు బాక్సాఫీస్ షెడ్యూల్ వాయిదా పడితే నిర్మాతకుదగ్గర బోల్తా కొడుతున్నాయి. ఈ చిత్రంపై రవితేజ చాలా నమ్మకం పెట్టుకున్నారు. ఈ మూవీ హిట్ అయితే రవితేజ ఫ్యాన్స్ ఆనందం కూడా అవధులు దాటుతుంది. కాగా, దర్శకుడు కిషోర్ తిరుమల 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగి', 'చిత్రలహరి'.. వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు

# నెగెటివ్ పాత్రలకు సిద్ధమే



వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు త్రిప్తీ దిమ్రీ. ఇటీవలె ప్రభాస్ కథానాయకుడిగా సందీపరెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' సినిమాలో అవకాశం కొట్టేసిన ఆమె, దర్శకుడు విశాల్ భరద్వాజ్ చేసే చిత్రంలోనూ నటిస్తున్నారు. అలాగే, సిద్ధార్థ్ చతుర్వేదితో ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. చిత్ర ప్రచారంలో భాగంగా ఆమె మీడియాతో కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఇందులో నేను కాలేజీ విద్యార్థిగా కనిపిస్తాను. నేనిప్పటివరకూ ఎన్నో కామెడీ, లవ్ చిత్రాల్లో నటించాను. కానీ యాక్షన్ జానర్‌లో రూపొందిన చిత్రాల్లో నటించలేదు. ఒకవేళ అటువంటి సినిమాల్లో అవకాశం వస్తే అస్సలు వదులుకోను. యాక్షన్ పాత్రలు చేయడం ద్వారా నా నటనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించొచ్చని భావిస్తా. కంటెంట్ బాగుంటే నెగెటివ్ పాత్రలు చేయడానికైనా సిద్ధమే" అని పేర్కొన్నారు.

# అవతార్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్


# అవతార్ 3 ఫస్ట్ లుక్ విడుదల




హాలీవుడ్ చిత్రం అవతార్‌కి ఎంత ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజువల్ వండర్‌గా తెరకెక్కిన మూవీ ఎన్నో రికార్డులని చెరిపేసింది. ఇప్పటికే అవతార్ సిరీస్‌లో వచ్చిన రెండు భాగాలు ప్రేక్షకులని ఎంతగానో అలరించడమే కాక కోట్ల వసూళ్లు సాధించాయి. ఇప్పుడు మూడో పార్ట్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అవతార్ 3 మూవీ ఈ ఏడాది డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ శుక్రవారం వస్తున్న చిత్రంతో థియేటర్స్ లో ట్రైలర్ ప్రదర్శించనున్నట్టు కన్ఫర్మ్ చేశారు.భారీ హాలీవుడ్ చిత్రం అయిన మార్వెల్ ఫెంటాస్టిక్ ఫోర్ మూవీతో కలిపి థియేటర్లలో ప్రదర్శించన ున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో రెండింటిపైన ప్రేక్షకుల్లో ఆసక్తి భారీగా పెరిగింది. జేమ్స్ కెమెరూన్ తన సినిమా ప్రపంచాన్ని పంచభూతాల కాన్సెప్ట్ ఆధారంగా నిర్మిస్తున్నట్టు సమాచారం.మొదటి అవతార్‌లో 'భూమి', రెండో భాగంలో 'నీరు' (వాటర్) నేపథ్యంలో తెరకెక్కించగా, ఇప్పుడు మూడో పార్ట్‌లో 'నిప్పు' (ఫైర్) నేపథ్యంలో కథ సాగనుందని తెలుస్తోంది. అవతార్ 3 మూవీ ఈ ఏడాది డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం,ఈ కొత్త కథా కోణంతో పండోరా ప్రపంచం మరో అద్భుత ంగా ప్రేక్షకులని అలరించనుంది. జేమ్స్ కెమె రూన్ అవతార్ ఫ్రాంఛైజీకి ఇది చివరది కాదు ఇంకా పలు సీక్వెల్స్ సిద్ధమవుతున్నాయి అవ ార్ 4 .. 2029లో విడుదల కానుండగా, అవతార్ 5 లో 2031 లో రిలీజ్ కానుంది. ఈ భారీ ప్రాజెక్ట్‌లు ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. కెమెరూన్ ఇప్పటికే కొన్ని పార్ట్స్ షూట్ చేసినట్టు తెలుస్తోంది. డిసెంబర్ 19న అవతార్ 3 రిలీజ్ కానుండడంతో, ఆ నెల 15 తర్వాత రిలీజ్ కావాల్సిన భారతీయ సినిమాలు తమ తేదీలను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. కెమెరూన్ సినిమా వస్తుందంటే దేశంలో పెద్ద పెద్ద మార్వెల్ ఫెంటాస్టిక్ ఫోర్ మూవీతో కలిపి థియేటర్లలో ప్రదర్శించన ున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో రెండింటిపైన ప్రేక్షకుల్లో ఆసక్తి భారీగా పెరిగింది. జేమ్స్ కెమెరూన్ తన సినిమా ప్రపంచాన్ని పంచభూతాల ప్రాజెక్ట్స్ కూడా పక్కకు తప్పుకుంటాయి. జేమ్స్ కెమెరూన్ విజన్, వీఎఫ్ఎక్స్‌తో కూడిన అద్భుతమైన ప్రపంచం చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అవతార్ 3 ట్రైలర్‌తో ప్రారంభమయ్యే ఈ మాజికల్ జర్నీ, డిసెంబర్‌లో మరింత పీక్‌కు చేరనుంది.

# మరో ఇంట్రెస్టింగ్ కథాంశంతో ఆమీర్ ఖాన్

## సినిమా హనీమూన్ హత్య కేసుతో క్రైమ్ థ్రిల్లర్ రెడీ



బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ ఇటీవలి కాలంలో చేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేదు. 'లాల్ సింగ్ చద్దా' ఘోర పరాజయం చవిచూడగా , ఆ తర్వాత వచ్చిన 'సీతారే జమీన్ పర్' విమర్శకుల ప్రశంసలు పొందినప్పటికీ, కమర్షియల్‌గా అంత సక్సెస్ కాలేదని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ మరోసారి తన మార్క్ సినిమా చేసే ఆలోచనలో ఉన్నాడు.. ఆమిర్ ఖాన్ తాజాగా తీసుకున్న నిర్ణయం బాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. తాజా సమాచారం మేరకు, ఆయన వాస్తవ జీవిత ఘటన ఆధారంగా కొత్త సినిమా చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు ఆధారంగా ఈ చిత్రం ఉంటుందని అంటున్నారు.ఈ కేసులోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, మిస్టరీ, భావోద్వేగాలు ఆమిర్‌ను విపరీతంగా ఆకర్షించాయని సమాచారం. కథ ప్రకారం, రాజా రఘువంశీ అనే వ్యక్తి హనీమూన్ కి వెళ్లగా అక్కడ అనుమానాస్పద స్థితిలో మరణిస్తాడు. మర్డర్ వెనుక అతడి భార్య సోనమ్ పాత్రపై అనేక అనుమానాలు కలుగుతాయి. ఈ మిస్టరీని స్క్రీన్‌పై ఆసక్తికరంగా ఆవిష్కరించే ప్రయత్నంలో ఉన్నాడట ఆమిర్. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై ఆయన బృందం ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు. గతంలో ఆమిర్ ఖాన్ 'తలాష్' అనే సైకాలజికల్ క్రైమ్ థ్రిల్లర్ చేశాడు. ఇప్పుడు మళ్లీ అదే తరహాలో, నిజ ఘటనల ఆధారంగా సినిమాని ప్లాన్ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఎమోషన్‌తో పాటు థ్రిల్ కూడా కోరుకునే ప్రేక్షకులకు ఇది మంచి ట్రీట్ అయ్యే అవకాశం ఉంది.ఈ క్రైమ్ థ్రిల్లర్‌తో పాటు, ఆమిర్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారతం' స్క్రిప్ట్‌పై కూడా పని చేస్తున్నట్లు టాక్. అలాగే, లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో తెరకెక్కుతున్న రజినీకాంత్ 'కూలీ' చిత్రంలో అతను కీలక పాత్రలో కనిపించనున్నాడట. ఈ సినిమా ఆగస్ట్ 14న విడుదల కానుంది. కాగా, ఈ సారి సాలిడ్ కంటెంట్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టాలని ఆమిర్ ఖాన్ ఫిక్స్ అయినట్టు కనిపిస్తోంది. నిజ జీవిత సంఘటనను పక్కా ప్లాన్‌తో తెరపై ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్న ఈ స్టార్ హీరో ఈ సారైన కమర్షియల్‌గా మంచి విజయం సాధిస్తాడా లేదా అనేది చూడాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794